



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 137 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు గురువారం 22 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :137 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE THU 22 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఉక్కు, పర్యాటకం, ఏఐ.. ఏపీకి పెట్టుబడుల ప్రవాహం..

### దావోస్ లో చంద్రబాబు విజయయాత్ర!

- దావోస్ లో సీఎం చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్ కీలక భేటీ
- అనకాపల్లి స్టీల్ ప్లాంట్ కు ఫిబ్రవరి 15 తర్వాత శంకుస్థాపన చేయాలని నిర్ణయం
- రాష్ట్రంలో హోటల్, పర్యాటక రంగంలో పెట్టుబడులపై తమారా లీజర్ సంస్థతో చర్చలు
- ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ముందుకు రావాలని కాలిబో సంస్థకు ఆహ్వానం




పెన్ పవర్ డెస్క్:ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తలమునకలై ఉన్నారు. దావోస్ పర్యటన మూడో రోజున ఆయన ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక దిగ్గజాలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తీసుకురావడమే లక్ష్యంగా జరిపిన ఈ చర్చలు ఫలవంతమయ్యాయి. ముఖ్యంగా ఉక్కు, పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి కీలక రంగాల్లో పెట్టుబడులకు మార్గం సుగమం అయింది.

**అనకాపల్లి స్టీల్ ప్లాంట్ కు ముహూర్తం ఖరారు**

దావోస్ లోని ఏపీ లాంజ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్ సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లాలో అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ నిర్మించ తలపెట్టిన భారీ ఉక్కు కర్మాగారం పురోగతిపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. తొలి దశలోనే దాదాపు రూ. 60 వేల కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి వివిధ దశల్లో ఉన్న అనుమతులు, భూసేకరణ వంటి అంశాలపై లక్ష్మీ మిట్టల్ సమక్షంలోనే సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 15వ తేదీలోగా

- మిగతా2లో

## మున్సి'పోల్స్' బరిలో మరో 3 పార్టీలు..!

### పోటీకి సై అంటున్న టీడీపీ, జనసేన, జాగృతి



- కామన్ సింబల్తో పోటీకి కవిత కసరత్తు
- పోటీకి సిద్ధమంటున్న తెలుగుదేశం పార్టీ
- బరిలోకి దిగనున్న జనసేన
- ఒంటరి పోరుకు గిరిగీసుకున్న బీజేపీ టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తాయా?
- రాష్ట్రంలో మారనున్న రాజకీయ సమీకరణాలు

హైదరాబాద్:పెన్ పవర్ ఈ సారి మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి. చాలా కాలంగా పోటీకి దూరంగా ఉన్న ఏపీ పార్టీలు తెలంగాణలోకి దూసుకొస్తున్నాయి. వీటికి కవిత పెట్టబోయే కొత్త పార్టీ తోడవుతోంది. అప్పటి వరకు పార్టీ గుర్తు ఫైనల్ కాకుంటే ఇక్కడ పెద్దగా ప్రచారం లేని పార్టీల కామన్ సింబల్పై తమ అనుకూలురను రంగంలోకి దించేందుకు మాజీ ఎమ్మెల్సీ కవిత సిద్ధమవుతున్నారు. ఈ మేరకు యువకులు, మహిళలకు అవకాశం కల్పిస్తామని, అవసరమైతే తాను కూడా వచ్చి ప్రచారం చేస్తానని ఆమె ప్రకటించారు. ఇదిలా ఉండగా 2018 ఎన్నికల తర్వాత తెలంగాణలో పోటీ చేయని తెలుగుదేశం పార్టీ ఈ సారి

- మిగతా2లో



## ఐరోపా సరైన దిశలో వెళ్లడం లేదు

### దావోస్ వేదికగా డొనాల్డ్ ట్రంప్

- ఐరోపాలో వలసలపై నియంత్రణ లేదన్న ట్రంప్
- తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో సాగుతుందన్న ట్రంప్
- దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసినట్లు వెల్లడి

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు... నో పే!

- స్పీకర్ల మహాసభలో అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు
- 'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాలన్న అయ్యన్న
- సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:వైసీపీ ఎమ్మెల్యేలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి హాజరు కాని ఎమ్మెల్యేలకు

- మిగతా2లో

## అమరావతికి చట్టబద్ధత... పార్లమెంట్లో బిల్లుకు కేంద్రం సన్నాహాలు

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం
- హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు ముగియడంతో కీలక పరిణామం
- వివిధ మంత్రిత్వ శాఖల అభిప్రాయాలను సేకరిస్తున్న హోంశాఖ
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సవరణకు సన్నాహాలు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించిన బిల్లును రాబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ చర్యతో రాజధానిపై ఉన్న అనిశ్చితికి తెరపడనుంది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగింది. 2024 జూన్ 2తో ఆ గడువు

- మిగతా2లో






## ఏపీకి రావాలంటూ ఫిన్టెక్, ఏఐ, గ్రీన్ ఎనర్జీ సంస్థలకు ఆహ్వానం

### దావోస్లో వ్యాపార దిగ్గజాలతో లోకేశ్ చర్చలు

- దావోస్లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మంత్రి లోకేశ్ బిజీబిజీ
- విశాఖలో టెక్నాలజీ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు జెరోధాకు ప్రతిపాదన
- గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాలపై జపాన్ సంస్థ 'జెరా'తో కీలక చర్చలు
- విశాఖలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని స్కేల్ ఏఐకి ఆహ్వానం
- ప్రతిపాదనలను పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించిన గ్లోబల్ కంపెనీలు

- మిగతా2లో

## మాపై భారీగా పన్నులేయండి

### 400 మంది సంపన్నుల డిమాండ్



- టైమ్ టు విన్ పేరిట సంతకాలు చేసి బహిరంగ లేఖ విడుదల
- సంపన్నులకు, సామాన్యులకు మధ్య అంతరం పెరుగుతోందని ఆందోళన
- ప్రపంచంలో అసలు సిసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను కోరుకుంటున్నామని వెల్లడి

- మిగతా2లో

## ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీం కోర్టులో నిరాశ



- రెగ్యులర్ బెయిల్ కోసం సుప్రీంను ఆశ్రయించిన కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప
- రెగ్యులర్ బెయిల్ ఇవ్వడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు
- ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచన

- మిగతా2లో

## రికార్డు స్థాయిలో రూపాయి పతనం

- డాలర్తో పోలిస్తే రికార్డు కనిష్టానికి పడిపోయిన రూపాయి
- ఒక దశలో 91.74 స్థాయికి చేరిన మారకం విలువ
- బంగారం, వెండి దిగుమతులు పెరగడం ఒక కారణం
- దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడుల తరలింపు ప్రభావం
- అంతర్జాతీయ వాణిజ్య యుద్ధ భయాలు కూడా పతనానికి మరో కారణం

- మిగతా2లో






## ఆరోగ్యం కోసం 'డిజిటల్ ఉపవాసం'

సాంకేతిక విప్లవం మూడు ట్యాబులు ఆరు స్మార్ట్‌ఫోన్లుగా విస్తరిస్తోంది. కంప్యూటర్ యుగంలోంచి డిజిటల్ యుగంలోకి అడుగిడిన నవ్య ఏఐ నరుడి జీవనశైలి సమూలంగా మారిపోయింది. డిజిటల్ వెలుగులు మానవాళి కళ్లకు నీలి తెరలు కప్పేస్తున్నాయి. అంతర్జాలం విశ్వవ్యాప్తం అయ్యింది. భూమి కుగ్రామంగా రూపాంతరం చెందింది. దేశ సరిహద్దులు రేఖామాత్రంగా మిగిలిపోయాయి. స్మార్ట్‌ఫోన్ ఉపకరణం మనవ శరీరంలో మరో అంగమై తిష్ట వేసింది. స్మార్ట్‌ఫోన్ లేకుండా బతుకులు అంధకారమయం అయ్యాయి. సమాచార సేకరణ, కమ్యూనికేషన్, వ్యాపారం, విద్య, వినోదాల కోసం తెరలను ఆశ్రయిస్తున్నాం. స్మార్ట్‌ఫోన్ నీలి తెరలకు బానిసలుగా మారిపోతున్నాం. ప్రపంచ మానవాళి రోజుకు సగటున 6.5 – 7.0 గంటల పాటు స్క్రీన్ టైమ్ గడుపుతున్నారు. ఇండియాలో సహితం సగటున 5.0 – 7.4 గంటల పాటు స్మార్ట్ తెరలకు అతుక్కుపోతున్నారు. స్మార్ట్‌ఫోన్ దూరమైతే ప్రాణం పోయినంత పని అవుతున్నది. స్మార్ట్ తెరలు దూరమైతే ఊపిరి ఆగినంత అనుభవం కలుగుతోంది. మన జీవితాలు సాంకేతిక తెరలకు అంకితమై పోయాయి. స్మార్ట్‌ఫోన్, ఐప్యాడ్, ల్యాప్‌టాప్, కంప్యూటర్, టీవీ, టాబ్లెట్ లాంటి స్మార్ట్ ఎలక్ట్రానిక్ ఉపకరణాలు మన ఇండ్లల్లో నిత్యావసరాలు అయ్యాయి. పని పిల్లల నుంచి పండు ముసలి వరకు అందరూ ప్రతి రోజు గంటల పాటు అవసరం ఉన్నా లేకున్నా ఆయా కాంతివంతమైన తెరలకు అతుక్కుపోతున్నారు. రోజులు, వారాలు, మాసాలు, ఏండ్ల పాటు స్క్రీన్ టైమ్ పెరగడంతో మన శరీరాలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. స్క్రీన్ టైమ్ పెరగడం కారణంగా మానసిక ఒత్తిడి పెరగడం, ఏకాగ్రత తగ్గడం, నిద్రలేమి, పనిలో ఉత్పాదకత పడిపోవడం, కంటి జబ్బులు కమ్ముకోవడం, మయోపియా, మెడనొప్పులు, భుజంనొప్పులు, తలనొప్పి, మెదడుపై తీవ్ర ప్రభావాలు చూపడం లాంటి ప్రమాదకర ప్రతికూల లక్షణాలు కనిపిస్తున్నాయి. ఉద్యోగాల్లో భాగంగా రోజుకు 8 – 10 గంటలు నీలి తెరల ముందు స్మార్ట్ వర్క్ చేసే ఉద్యోగుల ఆరోగ్యాలు గాల్లో దీపాలు అవుతున్నాయి. పిల్లలు, విద్యార్థులు, యువత, మహిళలు సహితం అనవసరమైన, ప్రయోజనం లేని సామాజిక మాధ్యమాల్లో తలదూర్చి తమ విలువైన సమయం, ఆరోగ్యాలకు కోల్పోతున్నారు. ఈ ప్రమాదకర సమస్యకు విరుగుడుగా వచ్చిందే "డిజిటల్ ఉపవాసం" లేదా "డిజిటల్ ఫాస్టింగ్" అనబడే సానుకూల ప్రక్రియ అని తెలుసుకోవాలి. ఒక వ్యక్తి నిర్దిష్ట సమయం (గంటలు లేదా రోజుల పాటు) పాటు డిజిటల్ తెరలను దూరంగా ఉండడాన్ని "డిజిటల్ ఉపవాసం" లేదా "డిజిటల్ ఫాస్టింగ్" అని నిర్వచిస్తున్నారు. డిజిటల్ తెరలను విరామం ఇవ్వడం ద్వారా కళ్లకు విశ్రాంతి, మనసుకు ప్రశాంతత, శారీరక ఉపశమనం, సరిగ్గా నిద్రపోవడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. రోజుకు కొన్ని గంటలు లేదా వారంలో ఒకటి లేదా అంత కన్న ఎక్కువ రోజులు స్క్రీన్‌లకు దూరంగా ఉండడం మన దినచర్యలో భాగం కావాలి. 20-20-20 నియమం ప్రకారం, తెరల ముందు 20 నిమిషాల గడిపిన తర్వాత 20 అడుగుల దూరంలో ఉన్న ఏదైనా వస్తువులను కొన్ని సెకన్ల పాటు చూడడం అలవర్చుకోవాలి. తెరల్లో మునిగినపుడు గదిలో సరైన వెలుతురు ఉండే విధంగా చూసుకోవాలి. స్మార్ట్ తెరల్లో మునిగే వారు తరుచుగా నీరు తాగాలి. ఒగ గంట లేదా గంటన్నర తర్వాత ఐదు నిమిషాలు విరామం తీసుకోవడం మరువరాదు. వీటితో పాటు రోజుకు కనీసం 4 – 5 గంటల పాటు తెరలను మూసి వేసి డిజిటల్ ఉపవాస వ్రతం పట్టాలి. స్క్రీన్ టైమ్ తగ్గించడాన్ని 'డిజిటల్ డీటాక్స్'గా అర్థం చేసుకోవాలి. డిజిటల్ ఉపవాసం తీసుకున్న సమయాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులతో సరదాగా గడుపుతూ మానసిక శారీరక ఉపశమనం పొందాలి. కరోనా తర్వాత ఆన్‌లైన్ కోర్సులు లేదా తరగతుల ఉద్యమం రావడంతో పరిస్థితులు మన చేయి దాటాయి. పిల్లలు, యువత చేతుల్లో మనమే స్మార్ట్ ఫోన్లు పెట్టాల్సిన అగత్యం ఏర్పడింది. స్క్రీన్ నుంచి విరామం తీసుకోవడం మన జీవనశైలిలో భాగం చేసుకోవాలి. వారానికి కనీసం ఒక రోజు డిజిటల్ ఉపవాసం ఆచరించాలి. రోజుకు కొన్ని గంటలు 'డిజిటల్ ఫాస్టింగ్'ను ఆశ్రయించాలి. 'డిజిటల్ ఫ్రీ జోన్' సమయంలో పుస్తకాలు చదవడం, ఆత్మీయులతో గడపడం, నోటిఫికేషన్లను ఆఫ్ చేయడం, ఆఫ్‌లైన్ కార్యాలకు పూనుకోవడం లాంటివి ఆచరణలో పెట్టాలి. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండడం మంచిది. రాత్రి సమయంలో తెరలకు లొంగితే నీలి కాంతి తెరల వల్ల మెలటోనిన్ హార్మోన్ల విడుదల తగ్గి నిద్రకు అంతరాయం కలుగుతుంది. డిజిటల్ ఉపవాసాలను ఆచరణలో పెడుతూ మనసు, మెదడులను సాంకేతిక విష వలయం నుంచి విముక్తి చేయాలి. డిజిటల్ స్క్రీన్‌టైమ్‌ను తగ్గిస్తూ, శారీరక మానసిక వికాసానికి పునాదులు వేద్దాం. రోజుకు కొన్ని గంటల పాటు తెరలకు విడాకులు ఇద్దాం. ముఖ్యంగా నేటి పిల్లలు, యువతను డిజిటల్ తెరలకు దూరంగా ఉంచడానికి డిజిటల్ ఉపవాస ప్రక్రియను ఆచరణలోకి తీసుకొని వద్దాం.

# ఐరోపా సరైన దిశలో వెళ్లడం లేదు

ఐరోపా సరైన దిశలో పయనించడం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐరోపాలో వలసలపై సరైన నియంత్రణ లేదని అన్నారు. తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, దేశంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెచ్చామని ఆయన వెల్లడించారు.ప్రపంచ ఆర్థిక ఇంజిన్‌గా అమెరికా నిలుస్తోందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. వివిధ దేశాలపై సుంకాల విధించడం ద్వారా తమ వాణిజ్య లోటును గణనీయంగా తగ్గించామని ఆయన తెలిపారు. వెనెజువెలాకు ఇప్పుడు సమర్థవంతమైన కొత్త నాయకత్వం లభించిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్‌లాండ్‌ను అమెరికా తప్ప మరే ఇతర దేశం కూడా సురక్షితంగా ఉంచలేదని ఆయన స్పష్టం చేశారు. గ్రీన్‌లాండ్ కొనుగోలుపై తక్షణమే చర్చలు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. డెన్మార్క్‌పై ట్రంప్ విమర్శలు గుప్పించారు. డెన్మార్క్ కృతజ్ఞత లేని దేశమని ఆయన అభివర్ణించారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత గ్రీన్‌ల్యాండ్‌ను తిరిగి అప్పగించడం అమెరికా చేసిన పొరపాటని ఆయన అన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీ చేతిలో ఓడిపోయిన డెన్మార్క్, గ్రీన్‌లాండ్‌ను కాపాడుకోలేకపోయిందని ఆయన గుర్తు చేశారు. డెన్మార్క్ మరియు గ్రీన్‌లాండ్ ప్రజల పట్ల తమకు ఎంతో గౌరవం ఉందని ఆయన పేర్కొన్నారు.

### ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు
# సుప్రీం కోర్టులో నిరాశ

ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో తీవ్ర నిరాశ ఎదురైంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప తమ డిఫాల్ట్ బెయిల్ ను రెగ్యులర్ బెయిల్ గా మార్చాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.
ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు, నిందితులకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సింది ట్రయల్ కోర్టేనని స్పష్టం చేసిన ధర్మాసనం, నాలుగు వారాల గడువు ఇస్తూ ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచించింది. డిఫాల్ట్ బెయిల్ ఇచ్చిన సందర్భంగా విధించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది.

**మద్యం కేసు నేపథ్యం**
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరిగాయని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా 'జే బ్రాండ్' పేరుతో ప్రజలను నిలువుదోపిడి చేశారని తీవ్ర విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఈ వ్యవహారంపై లోతైన విచారణకు ఆదేశించింది. దీంతో అప్పటి మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులపై కేసులు నమోదు కాగా, పలువురిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఇప్పటికే కొందరు నిందితులకు బెయిల్ లభించగా, మరికొందరు ఇంకా జైలులోనే ఉన్నారు. ఇంకొందరు నిందితులుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.

# ఏపీకి రావాలంటూ ఫిన్‌టెక్, ఏఐ, గ్రీన్ ఎనర్జీ సంస్థలకు ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించడం, రాష్ట్రాన్ని టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో కీలక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్య, ఆర్‌టీజీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో తన పర్యటనను వేగవంతం చేశారు. ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) సదస్సులో భాగంగా ఆయన ఫిన్‌టెక్, గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత సంస్థల అధినేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరిస్తూ, స్పష్టమైన ప్రతిపాదనలతో వారిని ఏపీకి ఆహ్వానించారు.

**విశాఖలో టెక్ హబ్.. జెరోధాకు ప్రతిపాదన**
ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ 'జెరోధా' ఫౌండర్ నిఖిల్ కామత్‌తో మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నాన్ని ఫిన్‌టెక్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా అక్కడ ఒక టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్లాట్‌ఫామ్ ఇంజనీరింగ్, బ్యాకెండ్ సిస్టమ్స్, ట్రేడింగ్ అల్గోరిథంలు, డేటా అనలిటిక్స్‌పై ఈ కేంద్రం దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో భాగస్వామ్యం కావాలని, యువ పారిశ్రామికవేత్తలకు లీడ్ మెంటర్‌గా వ్యవహరించాలని ఆహ్వానించారు. అంతేకాకుండా, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించేందుకు దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. లోకేశ్ ప్రతిపాదనలపై స్పందించిన నిఖిల్ కామత్, వాటిని తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

**గ్రీన్ ఎనర్జీపై జపాన్ సంస్థ 'జెరా'తో చర్చలు**
పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రసిద్ధి చెందిన జపాన్ సంస్థ 'జెరా' (జీజు=ూ) గ్లోబల్ సీఈవో, ఛైర్మన్ యుకియో కానితో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలోని మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, సమీప ప్రాంతాల్లో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఇక్కడ తయారైన లో-కార్బన్ అమ్మోనియాను జపాన్, ఇతర ఆసియా దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలను ఆయన వివరించారు.
పారిశ్రామిక అవసరాల కోసం రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని, అలాగే రాష్ట్రంలోని థర్మల్ ప్లాంట్లలో ఉద్గారాలను తగ్గించేందుకు ఏపీ జెన్‌కో, ఎన్టీపీసీలతో కలిసి పైలట్ ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. దీనిపై యుకియో కాని సానుకూలంగా స్పందిస్తూ, భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్‌లను అభివృద్ధి చేయడంపై తాము దృష్టి సారించామని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు.

**ఏఐ రంగంలోకి 'స్కేల్ ఏఐ'కి ఆహ్వానం**
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అగ్రగామిగా ఉన్న 'స్కేల్ ఏఐ' (ూఘ్రీవ ూ×) గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్ ట్రెవర్ థాంప్సన్‌తోనూ మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. సుమారు 29 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ కలిగిన ఈ సంస్థ అమెరికా రక్షణ శాఖ, మెటా, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి దిగ్గజాలకు సేవలందిస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో 'స్కేల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయాలని లోకేశ్ ఆహ్వానించారు. ఆర్టిఐహెచ్ (రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్) భాగస్వామ్యంతో ఏఐ భద్రత, గవర్నెన్స్‌పై ఒక ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఏఐ అప్లికేషన్ల కోసం తమ ప్లాట్‌ఫామ్‌ను అందించాలని కోరారు. రాష్ట్రంలో ఏఐ అక్షరాస్యతను పెంచే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ విజన్‌ను ప్రశంసించిన ట్రెవర్, పెట్టుబడి ప్రతిపాదనలను తమ బోర్డు దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని చెప్పారు.

## ఉక్కు, పర్యాటకం, ఏఐ.. ఏపీకి పెట్టుబడుల ప్రవాహం..

- మొదటి పేజి తరువాయి
అన్ని అనుమతులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్టీల్ ప్లాంట్ కు శంకు స్థాపన చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి జాప్యం ఉండదని, అవసరమైతే ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి అనుమతులు సాధించాలని మంత్రులకు సీఎం సూచించారు. ప్లాంట్ పురోగతిని మంత్రి లోకేశ్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఆదిత్య మిట్టల్ ఈ సందర్భంగా ప్రశంసించారు.

**ఏపీలో పర్యాటకానికి పెద్దపీట**
ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థ 'తమారా లీజర్' సీఈవో సృష్టి శిబులాల్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. పర్యాటక రంగ ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించామని, పెట్టుబడులకు ఏపీ ఇప్పుడు పూర్తిగా సిద్ధంగా ఉందని ("ఏపీ ఈజ్ అన్ లాక్") తెలిపారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోనూ, కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లోనూ అద్భుతమైన టూరిజం కేంద్రాలను అభివృద్ధి చేయవచ్చని సూచించారు. రాష్ట్రంలోని ప్రతీ పర్యాటక ప్రాంతానికి రోడ్లు, విమానాశ్రయాల కనెక్టివిటీ ఉందని, హోటల్ రంగానికి తమ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు. పర్యాటకం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడటంతో పాటు, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని సీఎం వివరించారు.

**ఎకో-టూరిజం, హోమ్ స్టే లపై తమారా ఆసక్తి**
ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై తమారా లీజర్ సంస్థ సానుకూలంగా స్పందించింది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పర్యావరణ హితమైన 'ఎకో-టూరిజం' పార్కులు ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్నం సహా ఇతర ప్రాంతాల్లో 'హోమ్ స్టే' ప్రాజెక్టులు చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. 'కమ్యూనిటీ ఫస్ట్' అనే నినాదంతో గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, వారిని కూడా ఈ ప్రాజెక్టులలో భాగస్వాములను చేస్తామని సీఎంకు వివరించారు. సరైన ప్రతిపాదనలతో వస్తే పూర్తి సహకారం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్యాభివృద్ధి**
టెక్నాలజీ రంగంలోనూ ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు రాజ్ వట్టికూటి, సీఈవో స్కాట్ శాండ్స్ఫెర్ తో సీఎం చర్చలు జరిపారు. ఇప్పటికే వట్టికూటి ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమరావతిలో ఏఐ అకాడెమీ ద్వారా యువతకు శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా విస్తరించి, మరింత మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సీఎం ప్రతిపాదించారు. విశాఖపట్నం మధురవాడలోని ఐటీ సెజ్ లో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని కాలిబో సంస్థను చంద్రబాబు ఆహ్వానించారు.

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు... నో పే!

- మొదటి పేజి తరువాయి
'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీకి రాకుండా జీతాలు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన స్పీకర్ల మహాసభలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల పట్ల శాసన వ్యవస్థకు ఉన్న జవాబుదారీతనం అంశంపై అయ్యన్నపాత్రుడు కీలక ప్రసంగం చేశారు.ఎమ్మెల్యేలు ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులని, అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం వారి ప్రాథమిక బాధ్యత అని స్పీకర్ గుర్తు చేశారు. ప్రజలు నమ్మకంతో ఎన్నుకుని పంపిన ప్రతినిధులు సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని స్పష్టంగా చెప్పారు. శాసనసభ కార్యకలాపాల్లో పాల్గొన్నప్పుడే ప్రజల సమస్యలు చర్చకు వస్తాయని అన్నారు. ఈ అంశంపై లోక్‌సభ స్పీకర్‌తో పాటు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అయ్యన్నపాత్రుడు కోరారు. శాసనసభ వ్యవస్థను మరింత బాధ్యతాయుతంగా మార్చాలంటే ఇలాంటి సంస్కరణలు తప్పనిసరిగా అవసరమని అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్యేల హాజరు తప్పనిసరిగా ఉండేలా 'నో వర్క్.. నో పే' విధానం అమలైతే, శాసనసభ పనితీరు మెరుగుపడుతుందని, ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని స్పీకర్ పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

### మున్సి'పోల్స్' బరిలో
# మరో 3 పార్టీలు..!

- మొదటి పేజి తరువాయి
పోటీకి రెడీ అవుతోందని తెలుస్తోంది. దీంతో పాటు ఆ పార్టీకి ఏపీలో మిత్రపక్షంగా ఉన్న జనసేన కూడా బరిలోకి దిగేందుకు రెడీ అవుతోంద ని సమాచారం. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ ఎన్ని కల సన్నాహక పనులను ప్రారంభించినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల అవసరాలకు అనుగుణంగా వాటిని పునర్నిర్మించే ప్రణాళికలతో, పార్టీ తెలంగాణలోని వివిధ స్థాయిలలోని తన రాజకీయ కమిటీలను రద్దు చేసింది. పొత్తుపై బీజేపీతో చర్చలు త్వరలోనే జరిగే అవకాశం ఉందని తెలంగాణకు చెందిన నాయకుడొకరు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తమ పార్టీ పొత్తులు లేకుండా మున్సిపల్ ఎన్నికలలో స్వతంత్రంగా పోటీ చేస్తుందని ప్రకటించడంతో అనిశ్చితి కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్లో టీడీపీ, జనసేనతో బీజేపీకి పొత్తు ఉంది. ఇక్కడ వేర్వేరుగా పోటీ చేస్తారా..? లేక టీడీపీ.. జనసేన కలిసి బరిలోకి దిగుతాయా..? అన్నది హాట్ టాపిక్‌గా మారింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆగస్టు 2024లో తెలంగాణ పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో, రాష్ట్రంలో పార్టీని పునరుద్ధరించి బలోపేతం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంస్థాగత పునర్నిర్మాణం, సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టాలని కూడా ఆయన నాయకులను కోరారు. ఈ నేపథ్యంలో, తెలంగాణలో టీడీపీ, జనసేన మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయవచ్చనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఏది ఏమైనా మరో మూడు రాజకీయ పార్టీలు తెలంగాణలోకి ఎంట్రీ ఇస్తుండటంతో ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపబోతోందనేది హాట్ టాపిక్ గా మారింది.

# రికార్డు స్థాయిలో రూపాయి పతనం

అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ చరిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ట్రేడింగ్‌లో రూపాయి భారీగా నష్టపోయి, ఒక దశలో 91.74 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠాన్ని నమోదు చేసింది. మార్కెట్‌లో నెలకొన్న పలు ప్రతికూల పరిణామాల మధ్య ఒక్కరోజే 77 పైసల మేర విలువను కోల్పోయింది.నిన్న 90.97 వద్ద ముగిసిన రూపాయి, ఇవాళ ఉదయం 91.05 వద్ద బలహీనంగా ప్రారంభమైంది. ట్రేడింగ్ సాగుతున్న కొద్దీ అమ్మకాల ఒత్తిడి పెరగడంతో రూపాయి విలువ అంతకంతకూ దిగజారింది. బంగారం, వెండి దిగుమతులు పెరగడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఖీ××లు) దేశీయ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను భారీగా ఉపసంహరించుకోవడం పతనానికి ప్రధాన కారణంగా నిలిచింది.మరోవైపు అమెరికా, యూరప్ మధ్య వాణిజ్య యుద్ధ భయాలు, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందన్న వార్తలు వంటి అంతర్జాతీయ అంశాలు కూడా రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. వీటికి తోడు దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాల్లో కొనసాగడం రూపాయి విలువను మరింత బలహీనపరిచిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## అమరావతికి చట్టబద్ధత... పార్లమెంట్‌లో బిల్లుకు కేంద్రం సన్నాహాలు

- మొదటి పేజి తరువాయి
ముగియడంతో, ఏపీకి స్వతంత్ర రాజధానిని అధికారికంగా ప్రకటించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, అమరావతిని రాజధానిగా ఖరారు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి ఒక నివేదిక పంపింది. రాజధాని ఎంపిక ప్రక్రియ, చేపట్టిన నిర్మాణాల వివరాలతో కూడిన నోట్‌ను సమర్పించింది.ఈ నివేదికను పరిశీలించిన కేంద్ర హోంశాఖ, దీనిపై తదుపరి చర్యలు ప్రారంభించింది. రాజధాని ఎప్పటి నుంచి అమల్లోకి రావాలో స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా, 2024 జూన్ 2 నుంచే వర్తింపజేయాలని రాష్ట్రం విజ్ఞప్తి చేసింది. ఈ ప్రతిపాదనపై పట్టణాభివృద్ధి, న్యాయ, వ్యవసాయ శాఖలతో పాటు నీతి ఆయోగ్ అభిప్రాయాలను కూడా కేంద్ర హోంశాఖ సేకరిస్తోంది.అన్ని శాఖల నుంచి అభిప్రాయాలు అందిన తర్వాత ఈ ప్రతిపాదనను కేంద్ర క్యాబినెట్ ఆమోదానికి పంపనున్నారు. క్యాబినెట్ ఆమోదం లభించగానే, పార్లమెంట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సవరణ కోసం బిల్లును ప్రవేశపెడతారు. ఈ చట్టసవరణతో అమరావతికి రాజధానిగా శాశ్వత భద్రత, చట్టపరమైన గుర్తింపు లభిస్తుంది. తద్వారా భూములిచ్చిన రైతులకు, పెట్టుబడిదారులకు భరోసా కలుగుతుందని, రాజధాని నిర్మాణ పనులు వేగవంతమవుతాయని అధికారులు భావిస్తున్నారు.

## మాపై భారీగా పన్నులేయండి

భవిష్యత్ ప్రణాళికలు వేసుకుంటూ, కొత్త అవకాశాలను వెతుక్కుంటూ ప్రతిఏటా దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు (డబ్ల్యూఈఎఫ్) వ్యాపారవేత్తలు వస్తుంటారు. ఈ నేపథ్యంలో 400 మంది సంపన్నులు వినూత్న డిమాండ్ చేశారు. తమపై భారీగా పన్నులు విధించాలని ఇచ్చిన పిలుపు ఆశ్చర్యపరుస్తోంది 24 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న ఈ బృందం.. "ఎఅఎవ్ శీ ఔఱఅ" పేరిట సంతకాలు చేసిన బహిరంగ లేఖను విడుదల చేశారు. సూపర్ రిచ్ వ్యక్తులకు, మిగతా మానవాళికి మధ్య అంతరం నానాటికీ పెరుగుతోందని హెచ్చరించారు. దానిని రూపుమాపాలంటే ధనవంతులపై అత్యధిక పన్నులు విధించాలన్నారు. ప్రజా జీవితం, రాజకీయ వ్యవస్థలను సంపన్నులు ప్రభావితం చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ భారీ సంపద ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తోందని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందన్నారు. "భారీ సంపద కలిగిన కొందరు మన ప్రజాస్వామ్యాలను కొనుగోలు చేశారు. ప్రభుత్వాలను స్వాధీనం చేసుకున్నారు. మీడియా స్వేచ్ఛను హరించారు. ఆవిష్కరణలపై పట్టు బిగించారు" అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. "అసలుసిసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను తిరిగి కోరుకుంటున్నాం. ఆ దిశగా ప్రగతిశీల సంపద పన్నులు విధించాలి. ఈ పన్నులతో కుబేరుల జీవన ప్రమాణాలు ఏమాత్రం పడిపోవు. పైగా ఆరోగ్యం, విద్య వంటి ప్రజాసేవలకు మరిన్ని నిధులు అందుతాయి" అని ఆ లేఖలో పేర్కొన్నారు. భారతదేశంలో సూపర్ రిచ్ వ్యక్తులపై పన్నులు పెంచాలనే ప్రతిపాదనలు, చర్చలు ఉన్నాయి. మన దేశంలో ప్రజల మధ్య అత్యధిక స్థాయిలో ఆదాయ అసమానతలు ఉన్నాయని ఫ్రాన్స్ ఆర్థికవేత్త, 'క్యాపిటల్ ఇన్ 21వ సెంచరీ' పుస్తక రచయిత థామస్ పికెట్టీ గతంలో వ్యాఖ్యానించారు. దీనిని నివారించాలంటే దేశంలో ఉన్న సూపర్ రిచ్ వ్యక్తులపై అధికంగా పన్నులు (ఘ×) విధించాలని సూచించారు.

# రికార్డు రూమును సందర్శించిన జాయింట్ కలెక్టర్

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ జనవరి 21**

బుధవారం జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ ఒంగోలు కలెక్టరేట్ లోని రికార్డు రూమును సందర్శించి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ఇటీవల జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రకాశం జిల్లా నుండి నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పడినందున, మార్కాపురం జిల్లాకు సంబంధించిన రెవిన్యూ రికార్డులను సదరు జిల్లాకు పంపుటలో భాగంగా రికార్డుల విభజన ప్రక్రియను జిల్లా రెవెన్యూ అధికారి, సంబంధిత సెక్షన్ అధికారులతో కలసి పరిశీలించి, సిబ్బంది కి తగు సూచనలు ఇచ్చారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంట కలెక్టరేట్ ఎఓ టి రవి, సంబంధిత సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.




# పెన్ పవర్
## మార్కాపురం - ప్రకాశం

# అక్రమ లే అవుట్లపై కొరడా జులిపించిన మున్సిపల్ అధికారులు

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 21**

గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ లే అవుట్లపై మున్సిపల్ అధికారు లు కొరడా జులిపించారు. అనుమతి లేకుండా లే అవుట్ల పేరుతో స్థలాల విక్రయాలు చేస్తే ప్రజలను మోసం చేసినా చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. నిర్దా క్షణ్యంగా లే అవుట్లు తొలగిస్తామని మున్సిపల్ కమీషనర్ ఈ వి రమణ బాబు ఆదేశాల మేరకు బుధవారం పట్టణ టౌన్ ప్లానింగ్ విభాగ అధికారుల ఆధ్వర్యంలో కొమరోలు టు నరవ ప్రధాన రహదారి సమీ పంలోని అక్రమ లే అవుట్లను పరిశీలించి అనుమతులు లేవని హద్దురాళ్ళను, లే అవుట్లను జేసీబీ సహాయంతో ధ్వంసం చేసారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లా డుతూ అక్రమ లే అవుట్ దారులకు పలుమార్లు హెచ్చరికలు



జారీ చేసిన మార్పురాలేదన్నారు. అక్రమ లే అవుట్లు చట్టరీత్యా నేరమని పదే పదే హెచ్చరిస్తూన్నా అనుమతులు తీసుకోకుండా లే అవుట్లు వేసి సామాన్య ప్రజలకు అధి కధరలకు విక్రయిస్తూ మౌలిక వసతులు లేకుండా కోట్లా ది రూపాయలు దోచుకుంటున్నారాన్నారు మున్సిపల్ కార్యాల యం అనుమతులు తీసుకోకుండానే అనుమతులు ఉన్నా యని బూట కపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని, అనధికార లే అవు ట్లను ఎసచవతీతీచరచవతీతీచస్ స్కీమ్ క్రింద క్రమబద్ధీకరించుకోమని పలుమార్లు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు చెప్పినా ఆదేశాలను దిక్కరించి మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు స్థలాల కొనుగోలు సమయంలో అక్రమమా, సక్రమమా లే అవుట్లను పరిశీలించి కొనుగోలు చేసుకొని ఆర్థికంగా నష్ట పోకుండా చూసుకోవాలని గిద్దలూరు పట్టణ ప్రజలకు కమీషనర్ రమణ బాబు తెలియజేశారు.




# జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో నిఘా

## స్కూల్స్, కాలేజీల వద్ద విస్తృత భద్రతా చర్యలు

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 21**

విద్యార్థులు భద్రతతో, ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలనే లక్ష్యంతో ప్రకాశం జిల్లా వ్యాప్తంగా స్కూల్స్, కాలేజీల పరిసరాల్లో పోలీసు నిఘాను సమర్ధవంతమైన భద్రతా చర్యలు చేసినట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పిసిఆర్ మరియు డ్రోన్ కెమెరాల ఇంచార్జి ఇన్స్పెక్టర్ దుర్గప్రసాద్ ఆధ్వర్యంలో స్కూల్, కాలేజీ ప్రారంభం, ముగింపు సమయాల్లో పోలీసు బీట్స్?తో పాటు డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేయటం జరిగింది. విద్యార్థులు స్కూల్స్, కాలేజీలకు వెళ్లే సమయంలో మోటార్ సైకిళ్లు, ఆటోల్లో వేధింపులకు పాల్పడే అకతాయిలను అరిక ట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవటం జరిగింది. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి అనుచిత చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూల్స్, కాలేజీల వద్ద దింపే సమయంలో పరిసర ప్రాం తాలపై కాస్త శ్రద్ధ చూపాలని, ఏవైనా అనుమానంగా అనిపిస్తే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, కాలేజీల వద్ద బయట రహదారి కనిపించే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిదని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా పరిసరాల్లో జరుగుతున్న అంశాలను సులభంగా గమనించవచ్చని తెలిపారు. స్కూల్స్ లేదా కాలేజీల పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. స్కూల్ ప్రారంభానికి ముందు ఉదయం, సాయంత్రం వేళల్లో ఉపాధ్యాయులు స్కూల్ పరిసరాలను కాస్త గమనిస్తే భద్రత మరింత మెరుగవుతుందని పోలీసులు తెలిపారు.అలాగే స్కూల్స్ లేదా కాలేజీల పరిసరాల్లో ఇబ్బందులు కలిగించే లేదా వేధింపులకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



# రైల్ ప్రయాణికుల సమస్యలను పరిష్కారం చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే జి.ఎం కు వినతి పత్రం

### టీడీపీ నాయకులు కృష్ణ కిషోర్ రెడ్డి..

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 21**

దక్షిణ మధ్య రైల్వే జోనల్ జనరల్ మేనేజర్ శ్రీవాస్తవ సంజయ్ కుమార్ బుధవారం గిద్దలూరు రైల్వే స్టేషన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా జీఎం కు గిద్దలూరు లో టిడిపి బిజెపి, జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు. పూలమాల , దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. జీఎం రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశ్లీలించారు. అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి కూటమి నాయకులతో కలిసి రైల్వే జీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. గిద్దలూరు నియోజకవర్గ రైల్వే ప్రయాణికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు ,అమృత్ భారత్ మంజూరైన అభివృద్ధి పనులు, స్టేషన్ ఆధునీకరణ పై ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రూపొందించిన సమగ్ర వినతిపత్రాన్ని జిఎంకు కృష్ణకిశోర్ రెడ్డి అందజేసి సవివరంగా సమస్యలను జీఎం కు వివారిచారు. అమృత్ రైల్వేస్టేషన్ గా ఎంపికై న ఈ స్టేషన్లో అభివృద్ధి పనులు నత్తనడకన






సాగుతున్నాయని తెలిపారు. గిద్దలూరు నడిబొడ్డున ఉన్న రైల్వేస్టేషన్ పనులు ఆగిపోవడంతో అంద వికారంగా ఉందని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే గరీబ్ రథ్ ఎక్స్ప్రెస్‌కు గిద్దలూరులో స్టాపింగ్ ఇవ్వాలని కోరారు. అదే విధంగా రేణిగుంట – నంద్యాల రైలును గిద్దలూరు వరకు, అలాగే తెనాలి – మార్కాపూర్ రైలును గిద్దలూరు,నంద్యాల వరకు పొడిగించాలని విన్నవించారు. గిద్దలూరు మీదుగా చెన్నైకి కొత్త రైలు సర్వీసు ప్రారంభించాలని, పగటిపూట గుంటూరు, నంద్యాల వైపు ప్రయాణించే వారికి అదనపు రైళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. రైల్వే స్టేషన్?లో కోచ్ పొజిషన్ డిస్ప్లే బోర్డులు, ప్రయాణికుల కోసం వెయిటింగ్ రూమ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రస్తుతం జరుగుతున్న ఆధునీకరణ పనులను వేగవంతం చేయాలని కోరారు. నల్లబండ బజార్ ,పాములపల్లె రోడ్డు నుండి రాచర్ల రోడ్ వరకు మూసివేసిన రైల్వే గేటును ప్రజల ఇబ్బందుల దృష్ట్యా వెంటనే తెరవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కట్టుబడి ఉన్నారన్నారని. ఎమ్మెల్యే సోదరుడి విజ్ఞప్తి పై జీఎం సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి , పనుల వేగవంతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బీజేపీ నాయకులు జేవీ నారాయణ, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సత్వర స్పందనతో మొంథా తుఫాన్‌ను ఎదుర్కున్నాం

## – రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా – మొంథా డాక్యుమెంటేషన్ పుస్తకం ఆవిష్కరణ
## – పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన రావు, బి.ఎన్. విజయకుమార్









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 21**

సమన్వయం, సత్వర స్పందనతో ఎలాంటి సమస్యనైనా సమర్థంగా ఎదుర్కోవచ్చని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. మొంథా తుఫాన్ సమయంలో ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం స్పందించిన తీరే దీనికి నిదర్శనమన్నారు. ఈ తుఫాన్ సమయంలో ఎదురైన పరిస్థితులను, వాటిని అధిగమించిన అనుభవాలను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు డాక్యుమెంటేషన్ చేయించారు. మంత్రి స్వామితో పాటు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయకుమార్, నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ షేక్ రియాజ్ బుధవారం ప్రకాశం భవనంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విపత్తులను ఎదుర్కొనేందుకు తన అనుభవంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రస్థాయి నుంచి దిశ నిర్దేశం చేశారన్నారు. రాష్ట్రస్థాయి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించిందని మంత్రి అభినందించారు. ఈ తుఫాన్ సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ఆస్తి నష్టాన్ని కూడా సాధ్యమైనంతవరకు అధికారులు తగ్గించగలిగారని కొనియాడారు. విద్యుత్ సరఫరా, ట్రాఫిక్కు క్రమబద్ధీకరణ, రోడ్లపై కూలిన చెట్లను గంటల వ్యవధిలోనే తొలగించి సమస్యను పరిష్కరించారని మంత్రి చెప్పారు. అధికంగా వచ్చిన నీటిని చెరువులను నింపేందుకు మళ్లించడం ద్వారా వాటర్ మేనేజ్మెంట్ కూడా అద్భుతంగా చేశారని గుర్తు చేశారు. జిల్లా చరిత్రలోనే కనీవినీ ఎరుగని స్థాయిలో విరుచుకుపడిన తుఫానును సమర్థంగా ఎదుర్కొన్న అనుభవాలను పుస్తక రూపంలో అందుబాటులో ఉంచడం ద్వారా భావితరాలకు ఒక మార్గనిర్దేశంగా ఉంటుందని మంత్రి చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం ద్వారా మొంథా తుఫాను ఇబ్బందులను సత్వరమే తొలగించగలిగామని అన్నారు. ప్రజా ప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకోవడం ద్వారా సమస్యను త్వరగా పరిష్కరించగలిగామన్నారు. ఈ అనుభవాలను డాక్యుమెంటేషన్ ద్వారా భావితరాలకు ఒక దిక్సూచిగా ఉంటుందన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాను అతి తీవ్రమైనదైనప్పటికీ దాని వలన కలిగే నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించగలిగామన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు చరిత్రలోనే గరిష్ట స్థాయిలో వరద వచ్చినప్పటికీ సమర్థంగా నియంత్రించ గలగటం గొప్ప విషయం అన్నారు. ఈ ప్రాజెక్టుకు గేట్లను బిగించే విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న సత్వర నిర్ణయం, విపత్తుల సమయంలో అధికార యంత్రాంగం త్వరగా స్పందించడం వలన రోజుల వ్యవధిలోనే పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురాగలిగామన్నారు. రియాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెప్తున్న పొలిటికల్ గవర్నెన్స్ వలన నష్ట తీవ్రతను తగ్గించగలిగామన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకున్న జిల్లా యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. మేయర్ మాట్లాడుతూ తుఫాను సమయంలో మునిసిపల్ సిబ్బంది చేసిన సేవలను కొనియాడారు. పోతురాజు కాలువలో రూ.80 లక్షలతో పూడికతీత పనులను మే నెలలోనే చేపట్టడం ద్వారా నష్టాన్ని సాధ్యమైనంతగా తగ్గించగలగామన్నారు. ఈ దిశగా కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యేకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సమస్య ఉన్న ప్రాంతాన్ని జియో కోఆర్డినేట్స్ ఆధారంగా గుర్తించి, ఫోటోలు వీడియోలతో డాక్యుమెంటేషన్ చేయించానన్నారు. జిల్లాపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపిన ఈ తుఫానుకు సంబంధించిన అనుభవాలను మండలాల వారీగా క్రోడీకరించి రూపొందించిన ఈ పుస్తకం, భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కొనడంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ విపత్తులను ఎదుర్కొనడములో అనుభవాలను క్రోడీకరించి పుస్తక రూపంలో తీసుకురావటం ఇదే మొదటిసారి కావచ్చు అని అన్నారు. తుఫాన్ సమయంలో సమన్వయంతో వ్యవహరించటం వలన సత్వరమే ప్రజలకు ఊరట కలిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ తుఫాన్ సమయంలో ఎదురైన పరిస్థితులను గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వాటిని సమర్థంగా ఎదుర్కొనేలా అనుభవాలకు అక్షర రూపాన్ని ఇవ్వటం ద్వారా మార్గాన్ని సులభతరం చేస్తుందన్నారు. తుఫానుకు ముందు, తుఫాన్ సమయంలో ఎదురైన సమస్యలను, పరిస్థితిని సత్వరమే చక్కదిద్దడం ద్వారా ఆ తర్వాత నెలకొన్న పరిస్థితులను తెలియజేసేలా రూపొందించిన వీడియోను ప్రజా ప్రతినిధులు వీక్షించారు. ఫోటో ఎగ్జిబిషన్ ను కూడా తిలకించారు. కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లను ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆరచవతీతీచ బి.ఓబులేసు, మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొండపేటలో సమస్యలు పరిష్కరిస్తా

## మున్సిపల్ కమిషనర్ రమణ బాబు







**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 21**

గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండపేట గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిస్కారం చేస్తామని కమీషనర్ ఏవి రమణ బాబు గ్రామప్రజలకు తెలిపారు. బుధవారం నాడు వేకువజామునే కమీషనర్ రమణ బాబు పట్టణంలో ని పలువీధుల్లో తనిఖీలు నిర్వహించి, ఆనంతరం మున్సిపాలిటీ పరిధిలోని కొండపేట కు వెళ్లి ప్రజల తోమమేకమై వారి సమస్యలను తెలుసుకొన్నారు. కొన్ని డ్రైనేజి మురుగు ముందుకు పోకపోవటాన్ని గమనించి ప్రత్యేక ఏర్పాటు చేశారు. పారిశుధ్య కార్మికుని ఏర్పాటు చేసి నిత్యం కాలువల , వీధుల్లో శుభ్రం చేయటం లాంటి పనులు చేసే విధంగా ఏర్పాటు చేశారు. గ్రామంలో నూతనంగా వేసిన బోరు కు మోటారుబిగించి నీటి సరఫరాను మెరుగు పర్చనున్నారు, ఇప్పటికే మూడు బోర్లు పంచేస్తుండగా భవిష్యత్ ప్రణాళికలో భాగంగా నూతన బోరును వినియోగం లోకి తెనున్నారు . గ్రామ శివారులో చెత్తను తొలగిస్తామన్నారు పట్టణంలో హోటల్స్ సమీల్లో టీ గ్లాసులు రోడ్లపై వేయటం గమనించి హోటల్స్ యజమానులు హెచ్చరించారు. హోటల్ యజమానులు పెద్ద డస్టుబిన్ల ఏర్పాటు చేసుకోవడం , అందులో టీ గ్లాసులు తదితరాలను కస్టమర్లు వేసేవిదంగా చర్యలు తీసుకోవాలని, ఆచెత్తను ఉదయాన్నే ఆప్రాంతానికి వచ్చే పారిశుధ్య కార్మికునికి అందజేయాలని రోడ్లపై టీ గ్లాసులు కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇది ప్రతి హోటల్ , టీ స్టాల్ యజమానులు పాటించాలన్నారు. ఏ టీ స్టాల్ ముందు రోడ్లపై టీ గ్లాసులు కనిపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పారిశుధ్యం మెరుగ్గా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని , పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కమీషనర్ రమణ బాబు తెలిపారు. పారిశుధ్యం , ఇతర అభివృద్ధి కార్యక్రమాలలో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉన్నామని , ఇంకా అదే స్తానం కొనసాగాలంటే ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. పట్టణంలో కార్మికులు వేకువజామునుంచే వీధులు శుభ్రం చేస్తారని, అట్లే ఇంటింటికి వెళ్లి ఇండ్లలో ఉత్పత్తి అయే చెత్త సేకరిస్తారని, కాకుండా ట్రక్టర్ల ద్వారా టన్నులకొద్ది చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నామని.ఇంత చేస్తున్నప్పుడు కొద్దిగంటలు రోడ్లపై చెత్త వేయకుండా ఉండలేరా!! ఆయన ప్రశ్నిస్తున్నారు. మనవీధి, మన పట్టణం అనే నినాదం మనలో రావాలన్నారు.

## రైల్వే జనరల్ మేనేజర్‌కు గిద్దలూరులో అపూర్వస్వాగతం







**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 21**

దక్షణ మద్యరైల్వే జీఎం శ్రీవత్సవ్ సంజయ్ కుమార్ కు అపూర్వస్వాగతం పలికారు. జీఎం ప్రత్యేక రైల్ లో గిద్దలూరుకు 10 గంటలకు చేరుకున్నారు. ఈసందర్బంగా కూటమి నాయకులతోకల్సి తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి జీఎం శ్రీవత్సవ్ సంజయ్ కుమారును మర్యాదపూర్వకంగా కలిసి దశ్శాలువ పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపి , జెనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు, గిద్దలూరు రైల్వేస్టేషన్ లోని సమస్యలను ఆయనకు వివరించి వినతిపత్రం అందజేశారు. సమస్యలు అవగాహన చేసుకొన్న జీఎం సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామన్నారు.

## భూమి రికార్డుల ధృవీకరణ కీలకమైన ప్రక్రియ

**- జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 21**

భూమి రికార్డుల ధృవీకరణ అనేది అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ఇందులో ఎటువంటి పొరపాట్లు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ సూచించారు. కొత్తపట్నం మండలంలోని ఈతముక్కల గ్రామంలో జరుగుతున్న పట్టాదారు పాసు పుస్తకాల వెరిఫికేషన్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ బుధవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డుల పరిశీలన తీరును ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం ఫీల్డ్ స్టాఫ్?తో సమీక్ష నిర్వహించి, విధివిధానాలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా చర్చించి, పట్టాదారు పాసు పుస్తకాల నమూనా ప్రతులను వారి వివరాలతో సరిపోల్చి పరిశీలించారు. రైతుల భూ వివరాలు, వ్యక్తిగత సమాచారం సరిగా నమోదయ్యాయా లేదా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ డి రామానాయుడు, రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కా మాల్యాద్రి రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న గంగసాని



**పామూరు, పెన్ పవర్, జనవరి 21.**

మండలంలోని కంబాలదిన్నె గ్రామానికి చెందిన వైసిపి పార్టీ నాయకులు నక్కా మాల్యాద్రి రెడ్డి దశదిన కర్మ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, ప్రకాశం జిల్లా టీచర్ల విభాగం అధ్యక్షులు కల్లూరి రామిరెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్ల విజయ భాస్కర్ రెడ్డి లు హాజరై మాల్యాద్రి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఒక్క మంచి నాయకుడిని కోల్పోయామని అన్నారు. వారితోపాటు అంబటి కొండారెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసులు, నీలం రమణయ్య, కొల్లా రమణయ్య, పిచ్చుల రామచంద్రా రెడ్డి, నీలం వెంకటేశ్వర్లు, మాదిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి, ఇరగల వెంకటేశ్వర రెడ్డి, ఉడుముల మధుసూధన్, యెదురూరి రామి రెడ్డి., పిచ్చాల తిరుపతి రెడ్డి, జొన్నలగడ్డ ప్రహల్లాద్, పాలేటి ప్రేమ్ కుమార్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు...

**ఎస్.ఐ సంపత్ కుమార్**



**పుల్లల చెరువు పెన్ పవర్ జనవరి 21**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, వాటిని నియంత్రించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పుల్లల చెరువు ఎస్.ఐ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మల్లపాలెం జాతీయ రహదారి ఎన్‌హెచ్--565 పై ప్రత్యేక వాహన తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతను మరింత మెరుగుపరచడం, ప్రజల ప్రాణాలను కాపాడడమే ఈ స్పెషల్ డ్రైవ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వాహనదారులు నిర్దేశిత వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని ఎస్.ఐ తెలిపారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.అలాగే లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్, పీయూసీ సర్టిఫికెట్ వంటి పత్రాలను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే ఇతర చట్టపరమైన చర్యలు కూడా తీసుకున్నారు.తనిఖీల సందర్భంగా ఎస్?ఐ వాహనదారులతో మాట్లాడి, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీయవచ్చని, కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు.ఈ స్పెషల్ డ్రైవ్ విజయవంతం కావాలంటే పోలీసులతో పాటు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఎస్.ఐ సంపత్ కుమార్ పేర్కొన్నారు.అందరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన అన్నారు. ఈ తరహా తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని, ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు అవగాహన కార్యక్రమం

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 21**



ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సీఐ యు.సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రజలకు, యువతకు మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎసచవతీతీచ షేక్ మహబూబ్ బాషా, ఈగల్ టీం సభ్యులు పాల్గొని మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, సంబంధిత చట్టాలు, విధించే శిక్షలపై వివరించారు. యువత సరదా కోసం ప్రారంభించే గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వ్యసనాలు వారి జీవితాలను ఎలా నాశనం చేస్తున్నాయో స్పష్టంగా తెలియజేశారు. వ్యసనాలకు బానిసైన వ్యక్తులు డబ్బు కోసం దొంగతనాలు చేయడంతో పాటు ఇతర నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలపై పోలీసులు నిఘా ఉంచి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు దృష్టి సారించి, వారు చెడు మార్గాల్లోకి వెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని సూచించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో నిబంధనలకు విరుద్ధంగా ధూమపానం చేస్తున్న ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. అలాగే డార్మిటరీలను కూడా తనిఖీ చేశారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా చేయాలనే లక్ష్యంతో ప్రకాశం జిల్లా వ్యాప్తంగా స్కూల్స్, కాలేజీల పరిసరాల్లో పోలీసు నిఘా కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

## పన్ను బకాయిల వసూళ్ళపై అలక్ష్యం తగదు

**- కమిషనర్ వెంకటేశ్వరరావు**



**కార్పొరేషన్ ఒంగోలు పెన్ పవర్ జనవరి 21**

ఒంగోలు నగరం లోని సచివాలయాల సిబ్బంది తో ఇంటి పన్ను, కుళాయి పనుల వసూళ్లపై నగరపాలక సంస్థ కమిషనర్ కే. వెంకటేశ్వరరావు ఒంగోలు మునిసిపల్ కార్యాలయంలోని ఆయన చాంబర్ నందు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, ఆస్తి,కొళాయి పన్ను వసూళ్ల లో నగరపాలక సంస్థ పరిధిలో టాక్స్ వసూళ్లు ఆశించినంత మేరకు జరగటం లేదని అన్నారు. టాక్స్ వసూళ్లకు సంబంధించి 2 నెలలు సమయం మాత్రమే ఉందని, కనుక అందరం కష్టపడి అన్నిరకాల పన్నులను నగరపాలకసంస్థ కి చెల్లించే విధముగా కృషిచేయాలి అని చెప్పారు. ఆస్తి పన్ను, కొళాయి పన్ను వసూళ్లకు సంబంధించి ప్రతి రోజు అన్ని సచివాలయంలో పన్ను వసూలు జరగాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా కమర్షియల్ కొళాయి పన్ను వసూలు ఇంకను చాలా మొత్తంలో పెండింగ్ లో ఉందని, ఇలా పెండింగులో ఉన్న కమర్షియల్ టాప్ కనెక్షన్స్ యజమానులకు వెంటనే నోటీసులు అందించి కొళాయి పన్ను వసూలు చేయాలని అన్నారు. నోటీసులు ఇచ్చి ఉండి , ఇంకా కొళాయి పన్ను చెల్లించని వారి యొక్క కొళాయి ని డిస్కనెక్ట్ చేయాలవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఆస్తి పన్ను వసూళ్లకు సంబంధించి కూడా అధిక మొత్తం లో బకాయి దార్లకు వెంటనే నోటీసులు ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివర 2 నెలలు మాత్రమే ఉందని అందరూ కలిసి పనిచేసి ఆస్తి పన్ను మరియు కొళాయి పన్నులను వసూలు చేయాలని వివరించారు. ఈ సమావేశం లో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ రాంభూపాల్ రెడ్డి, రెవిన్యూ ఆఫీసర్ విజయభాస్కర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి, క్రాంతి, శంకరశెట్టి శ్రీను, నిరూప్, నరేంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్లు అంజిరెడ్డి, చాణక్య, ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్లు సాయిరాం, నాగార్జున, వేణు, కిరణ్, అనిల్, టాప్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఫిట్టర్లు, 70 సచివాలయముల అడ్మిషన్ సెక్రటరీలు, అమెనిటీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## బొడ్డువానిపాలెంలో పశు వైద్య శిబిరం

**తదుపరి శిబిరాల షెడ్యూల్ విడుదల**





**అద్దంకి ఆర్సి ఇన్చార్జి, పెన్ పవర్, జనవరి 21:**

కొరిశపాడు మండలంలోని బొడ్డువానిపాలెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారులు గ్రామంలోని పాడి పశువులకు పరీక్షలు నిర్వహించి గర్భకోశ, ఇతర సాధారణ వ్యాధులకు చికిత్సలు అందించారు. అనంతరం పశువులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. కాగా, వైద్య శిబిరం జరుగుతుండగానే చికిత్స కోసం వచ్చిన ఓ గేదె అక్కడే పెయ్య దూడకు జన్మనివ్వడం విశేషం.

**పశు వైద్య శిబిరాల షెడ్యూల్ ఇదే**

కొరిశపాడు మండలంలో జనవరి నెలలో జరగనున్న వైద్య శిబిరాల వివరాలను అధికారులు వెల్లడించారు. 23న కొరిశపాడు, 24న పమిడిపాడు, 26న పి.గుడిపాడు, 27న ప్రాసంగలపాడు, 29న రాచపూడి, 30న కుర్రవానిపాలెం, 31న రావినూతల గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొరిశపాడు వీఏఎస్ డాక్టర్ ఎం. రాంబాబు, జేవీవోలు ఎన్. వేణు (రావినూతల), పి. అనిత (పమిడిపాడు), ఏహెచ డి. రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## పొదిలిలో పేద విద్యార్థినికి మానవత సంస్థ ఆర్థిక సాయం

**పొదిలి, పెన్ పవర్, జనవరి 21**

పొదిలిలో ఒక పేద విద్యార్థినికి మానవత స్వచ్ఛంద సంస్థ అండగా నిలిచింది. బీటెక్ చదువుతున్న ఆ పేద విద్యార్థిని కి మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు హార్దిక సాయాన్ని ప్రకటించగా, ఆ నగదును పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ చేతుల మీదుగా పేద విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులతోపాటు మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కాటూరి వెంకటనారాయణ బాబు, అధ్యక్షులు వెలిశెట్టి వెంకటేశ్వర్లు, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, జిల్లా శాఖ అధ్యక్షులు కె ఎల్లమందరెడ్డి, కోశాధికారి సోమిశెట్టి చిరంజీవి, ఏ. ఐ . బండి అశోక్, డైరెక్టర్ ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి వినోద్ రాజ్ భూమా సుమంత్ మహబూబ్ బాషా, పజిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ-నారీ'ల పనితీరుతోనే సంఘాల బలోపేతం

## వెలుగు కార్యాలయంలో ఘనంగా శిక్షణా తరగతులు -హాజరైన ఏపీఎం, డీఎంజీ









**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 21:**
అద్దంకి మండలంలోని వెలుగు (డీఆర్డీఏ) కార్యాలయంలో బుధవారం 'ఈ-నారీ' సభ్యులు, సీఆర్?పీలకు ఒక రోజు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... గ్రామ సమాఖ్య (వీవో) పరిధిలోని ప్రతి 10 పొదుపు సంఘాల గ్రూపులకు ఒకరు చొప్పున ఈ-నారీ సభ్యులు ఉంటారని తెలిపారు. వీరు ఆయా గ్రూపులతో సమావేశాలు ఏర్పాటు చేసి, గ్రూపు వివరాలను సభ్యులకు ఎప్పటికప్పుడు తెలియజేయాల్సి ఉంటుందన్నారు.

ఈ-నారీ సభ్యుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారానే వారి విధులను పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. విధి నిర్వహణలో వారు పాటించాల్సిన నియమ నిబంధనలు, చేయాల్సిన, చేయకూడని పనుల గురించి వివరించారు. అలాగే 'ఫార్మాట్-2'పై వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జ్యోతి ప్రసాద్ బాబు, డీఎంజీ కె. భాస్కర్, సీసీలు, వీవోఏలు, ఈ-నారీ సభ్యులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 21**
విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంట వరకు ముంగమూరు రోడ్డు , జెడ్ పి కాలనీ,కొత్త డొంక, జర్నలిస్ట్ కాలనీ,సుబ్బయ్య నగర్, మర్రిచెట్టు కాలనీ, ప్రగతి నగర్ గాంధీనగర్ ఎక్స్టెన్షన్, శివప్రసాద్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని టౌన్ విద్యుత్ డి.ఇ.ఇ. కె.వి.పి. రంగారావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# విశ్వకర్మ ముద్దుబిడ్డ గానాలా రామ్మూర్తి



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 21**
కీర్తిశేషులు బ్రహ్మశ్రీ రాహు సాహెబ్ పండిత గానాల రామ్మూర్తి 134 వ జయంతి సందర్భంగా ఘనంగా పూలమాలలు వేసి జయంతి వేడుకలు బుధవారం ఘణంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విశ్వబ్రాహ్మణ సంఘ సంఘం కార్యాలయంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు సీనియర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ముత్తలూరి మల్లికార్జున చారి మాట్లాడుతూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు విశ్వబ్రాహ్మణులను బీసీ కులం గా గుర్తించినందుకు పాటుబడిన మహాన్యుడు గానాల రామ్మూర్తి అని అన్నారు.ఆయన ఆదర్శంగా తీసుకొని సంఘ పూర్వ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు జమ్మోజు వెంకటేశ్వర చారి.ఉపాధ్యక్షులు లింగాల సత్యనారాయణ చారి,రంగోజు మల్లికార్జున చారి ,గుంటూరు సత్యనారాయణ చారి, జమ్మోజు సుబ్రహ్మణ్యం,రాచర్ల అల్లూరయ్య చారి,లింగాల వీరనాగ చారి,బెజవాడ పరమేశ్వర చారి,బొద్దోజు శ్రీను, తదితర సంఘ నాయకులు మండల సంఘం నాయకులు పాల్గొన్నారు

# పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి -సిపిఎం

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 21**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరుతూ బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గిద్దలూరు మండలం పొదలకుంటపల్లె లో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు టి ఆవులయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మారుస్తూ వి బి జి ఆర్ ఏ ఎం జి పథకం తీసుకురావడంతో పాత పథకంలో ఉన్న నిబంధనలు తొలగిపోతున్నాయని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం పాత చట్టంలో 90 శాతం నిధులు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం 10శాతం నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులకు ఉపాధి చూపించే విధంగా ఉన్న చట్టాన్ని కొత్త చట్టం ప్రకారం 60 శాతం కేంద్ర ప్రభుత్వం 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పద్ధతిలో కొత్త చట్టం చేయడంతో వెనకబడ్డ ప్రాంతాలలో ఉపాధి హామీ పని అనేది అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా ఇబ్బంది పడతాయని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిని పాత పద్ధతిలోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించేందుకు సిపిఎం పార్టీ నిరంతరం ఆందోళన చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి పూర్ణ డి మూర్తి ఎం శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం మహిళాభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి

## మర్రిపూడి ఎంపీడీవో నాగూర్ వలి





**పొదిలి పెన్ పవర్, జనవరి 21**
ప్రభుత్వం మహిళాభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తుందని మర్రిపూడి మండల పరిషత్ అధ్యక్షులు నాగూర్ వలి చెప్పారు. బుధవారం నాడు మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలోని వెలుగు కార్యాలయంలో ఈ-నారి, సి ఆర్ పి మహిళలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి వెలుగు ఏపీఎం కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగూర్ వలి మాట్లాడుతూ ప్రభుత్వం పొదుపు సంఘాల మహిళల కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగపరచుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. మహిళాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి జరుగుతుందనే నగ్న సత్యాన్ని ఈ సందర్భంగా ఎంపీడీవో నాగూర్ వలి ఉదహరించారు. అలాగే ప్రభుత్వ పథకాల గురించి ఆయన వివరించడంతోపాటు వాటిని ఉపయోగించుకునే విధానాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు రామయ్య, కళ్యాణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు నవనీతమ్మ అకౌంటెంట్ రజనీ తో పాటు వివిధ గ్రామాల వి ఓ ఏ లు, ఈ నారి, సి అర్ పి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మేదరమెట్లలో విషాదం.. భవనం పైనుంచి పడి యువకుడు మృతి

## మతిస్థిమితం లేక ఆత్మహత్యాయత్నం.. చివరకు ప్రమాదవశాత్తు కిందపడి..

## కేసు నమోదు చేసిన మేదరమెట్ల పోలీసులు

**అద్దంకి ఆర్సి ఇన్చార్జి, పెన్ పవర్ జనవరి 21**
మద్యం మత్తులో మతిస్థిమితం కోల్పోయిన ఓ యువకుడు భవనం పైనుంచి పడి దుర్మరణం చెందిన ఘటన మేదరమెట్ల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్. ఐ షేక్. మహమ్మద్ రఫీ తెలిపిన వివరాల ప్రకారం.. కొరిశపాడు మండలం, మేదరమెట్ల గ్రామానికి చెందిన షేక్. ఇమామ్ భాష (32) చికెన్ షాపులో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతను గత నాలుగు రోజులుగా విపరీతంగా మద్యం సేవిస్తుండటంతో మతిస్థిమితం కోల్పోయాడు. తనను ఎవరో చంపుతున్నారని, వెంబడిస్తున్నారని భయపడుతూ రోడ్లపైన తిరుగుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం (21.01.2026) రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో ఉన్న కత్తితో గొంతులో పొడుచుకున్నాడు. గమనించిన తల్లి షేక్ కరిమున్ వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స తీసుకోకుండా రాత్రి 11 గంటల సమయంలో బయటకు పరుగులు తీశాడు. మతిస్థిమితం లేకపోవడంతో స్థానిక పోస్టాఫీసు పక్కన ఉన్న మూడంతస్తుల భవనం పైకి



ఎక్కి పరిగెడుతూ.. ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ఇమామ్ భాషకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి మస్తాన్ వలి. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ మహమ్మద్ రఫీ తెలిపారు.

# మద్యపాన న్యూసెన్స్‌కు బ్రేక్: పోలీసుల ప్రత్యేక డ్రైవ్

*కొరిశపాడు పరిధిలో మందుబాబుల అడ్డాలకు బ్రేక్*

*నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్.ఐ సురేష్*



**అద్దంకి ఆర్సీ ఇంచార్జ్, పెన్ పవర్ జనవరి 21**
ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అద్దంకి రూరల్ పరిధిలోని కొరిశపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామాల్లో బహిరంగ ప్రదేశాలను కొందరు మందుబాబులు మద్యం అడ్డాలుగా మార్చుకోవడంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో బుధవారం కొరిశపాడు ఎస్.ఐ సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నిర్మానుష్య ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపోయిన మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తొలగించి ఆయా ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ సురేష్ మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, న్యూసెన్స్ సృష్టించడం వల్ల గ్రామాల్లో శాంతి భద్రతలకు భంగం కలుగుతోందన్నారు. ఇకపై ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం, పరిశుభ్రత కోసం పోలీస్ శాఖ చేపట్టిన ఈ చర్యలకు ప్రజలంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రెయిన్బో హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 21**
నా దేశం నా ఓటు హక్కు అనే అంశంపై మండల స్థాయిలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో, రెయిన్బో హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలోరెండవ స్థానంలో నిలిచిన రైన్ హైస్కూల్ విద్యార్థిని వి, నెత్రా రెడ్డి,కు యం ఈ ఓ లు పి, అంజనేయులు, మల్లు నాయక్ లు అభినందనలు తెలిపారు, మండల స్థాయిపోటీలలో ప్రథమ, ద్వితీయ, బహుమతులు పొందిన విద్యార్థులకు రెయిన్బో హైస్కూల్ చైర్మన్ దొంత కిరణ్ గౌడ్, కరెస్పాండెంట్ దొంత కిషోర్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ



**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 21**
ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దనరావు జన్మదిన సందర్భంగా స్థానిక సమత మహిళా వృధాశ్రమంలో వృద్దులకు బిసి నాయకులు గుంటూరు. రాంబాబు ఆధ్వర్యంలో దుప్పట్లు, బ్రేడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొణిజేటి. రామకృష్ణ, మాచవరపు. అజయ్ బాబు, బూసరపల్లి. శ్రీనివాసులు, ఆనంగి. సురేష్, కలవకూరి శివ, కారావాది వేణు, కందుకూరు. యోగ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో ఆక్రమణలపై అధికారుల ఉక్కు పాదం



**పొదిలి, పెన్ పవర్, జనవరి 21**
పొదిలిలో ఆక్రమణలపై అధికారులు ఉక్కు పాదం మోపారు. మునిసిపల్, పోలీస్ శాఖలు రంగంలోకి దిగి, ఆక్రమణలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. పొదిలి పట్టణంలో నిత్యం వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య పై మునిసిపల్ కమిషనర్ మారుతి రావు, పొదిలి సి ఐ రాజేష్ కుమార్ లు ప్రత్యేక దృష్టి సారించి, ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. నిబంధనలను ఆక్రమణదారులు అతిక్రమిస్తే, జరిమానా తో పాటు చర్యలు తీసుకుంటామని మునిసిపల్, పోలీసు శాఖల అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం వల్ల పొదిలిలో ట్రాఫిక్ సమస్య తీరుతుందని అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేశారు.

# తాగి సమస్యలు సృష్టిస్తే.. తాటతీస్తాం

## సీఐ సుబ్బారావు



**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 21**
మార్కాపురం సర్కిల్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ సుబ్బారావు హెచ్చరించారు. బుధవారం బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి పరిసరాలను అపరిశుభ్రం చేసిన పలు ప్రాంతాలను సి.ఐ సుబ్బారావు, ఎస్.ఐ సైదుబాబులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ మద్యం సేవించి సమస్యలు సృష్టిస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. ఇందులో భాగంగా సాయి బాలాజీ థియేటర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ఆ ప్రాంత ప్రజలకు పలు సూచన చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తుంటే తమకు వెంటనే సమాచారం అందించాలని ఆయన తెలియజేశారు.

# డీజేఆర్ ట్రస్ట్‌కు లక్ష విరాళం



**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ జనవరి 21**
ఒంగోలు నగరానికి చెందిన టీడీపీ నాయకులు మాదాల రాజా డీజేఆర్ ట్రస్ట్ కు లక్ష విరాళాన్ని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు కు అందించారు. మంగళవారం ఒంగోలు శాసనసభ్యులు నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజా మాట్లాడుతూ డీజేర్ ట్రస్ట్ తరుపున ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు చేపట్టిన ఉచిత విద్యకు ఉపయోగిం చేందుకు ఈ విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు.

## వెనిజులా దేశ అధ్యక్షుడు మధురో దంపతులను విడుదల చేయాలి సిపిఎం



**పామూరు, పెన్ పవర్, జనవరి 21**

వెనిజులా దేశ అధ్యక్షులను అమెరికా సైన్యం అక్రమంగా, దౌర్జన్యంగా వెనిజులా దేశంలో అక్రమంగా జొరబడి మధురో దంపతులను కిడ్నాప్ చేసి అమెరికాకు తరలించి అక్కడి కోర్టుకు అప్పజెప్పడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సయ్యద్ హనీఫ్ అన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్లో సిపిఐ నాయకులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రపంచ దేశాలు ఖండిస్తున్న మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఖండించకుండా, మౌనంగా ఉండటం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని ఆయన అన్నారు. గురువారం ఈ రోజు 22 తేదీన సాయంత్రం ఐదు గంటలకు పద్మావతి అతిథి గృహమునందు వెనిజులా పరిణామాలు, అమెరికా దురాక్రమణలపై సదస్సు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు పాల్గొంటారని పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ సదస్సులో మేధావులు కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయవాదులు పాల్గొని జయప్రదం చేయలని సయ్యద్ హనీఫ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొమ్మలపాటి మాల్యాద్రి ,మండల కార్యదర్శి షేక్ ఖాదర్ భాష, సి హెచ్. వెంకటేశ్వర్లు, వై వి నారాయణ, మహబూబ్ పీర, వెంకటేష్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రోత్ సెంటర్ లో కోతముక్క - 5 గురివద్ద రూ. 25960/- స్వాధీనం



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 21**

మద్దిపాడుమండలం పరిధి గ్రోత్ సెంటర్ లో కోతముక్క పేకాట ఆడుతున్న ఐదుగురిని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ. 25960/- స్వాధీన పరుచుకొని మద్దిపాడు పోలీస్ స్టేషన్ లో జూదరులను అప్పగించారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సిఐ యు. సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన పేకాట శిబిరం పై దాడిలో ఎస్సై సుదర్శన్ ,ఏఎసచవతీతీచ మహబూబ్బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

## మా నాన్నే.. నాకు స్ఫూర్తి

### మాస్టర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సయ్యద్. గౌస్ మోహిద్దిన్





**మార్కాపురం ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 21**

మార్కాపురం పట్టణంలో తన తండ్రికి మాస్టర్ జి అని పేరు ఉండేదని,ఆయన చేసిన పలు సేవా కార్యక్రమంలో భాగంగానే తనకు వారసత్వం వచ్చిందని మాస్టర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సయ్యద్. గౌస్ మోహిద్దిన్ తెలిపారు. ప్రతి సంవత్సరం తన పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఏదో ఒక రూపంగా సహాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. బుధవారం తన జన్మదినం సందర్భంగా పట్టణంలోని నీడ లేక అలమటిస్తున్న పలువురికి ఆయన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేయడం ఒక పౌరుడిగా భావిస్తున్నానని అన్నారు. ఆర్భాటాలు లేకుండా నా స్థాయిలో పేదలకు ఏదో నా వంతుగా సహాయ ,సహకారాలు అందించడం మరవనని అన్నారు. నా జీవితాంతం పేదలకు పండగల సమయంలో గానీ, తన కుటుంబ సభ్యుల వేడుకలలో గాని ఏదో కొంత సహాయం చేయడం అలవాటు చేసుకున్నానని అన్నారు.నా తండ్రి వల్లే నేను రాజకీయాలలో గానీ, ప్రజాసేవలో గాని ముందుకు సాగడంలో సహకరించాడని తెలిపారు.ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన నా కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, ఇదే నాకు ప్రపంచాన్ని జయించినట్లు అనుభూతిని కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## ప్రత్తిసాగులో మెగ్నీషియం,జింకు,బోరాన్ పోషకాల లోపాలపై రైతులకు అవగాహన.





**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 21:**

పత్తిసాగులో మెగ్నీషియం, జింకు మరియు బోరాన్ లోప లక్షణాలను గుర్తించటం జరిగినదని, వాటికి అనుగుణమైన సవరణ చర్యలను చేపట్టటం ద్వారా మాత్రమే స్థిరమైన దిగుబడులను పొందగలమని మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ తెలిపారు. చిమిడితిపాడు మరియు పోట్లూరు రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామలలో ఎం.ఏ.ఓ బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రబీలో పత్తిలో పోషకాల లోపం, లక్షణాలు -- యాజమాన్య పద్ధతులు గురించి మాట్లాడుతూ తెల్ల బంగారంగా పిలువబడే పత్తి భారతదేశంలో అత్యంత ప్రాముఖ్యమున్న వాణిజ్య పంటలలో ఒకటని, పత్తి దిగుబడులను ప్రభావితం చేసే అనేక కారణాలలో పోషకాల యాజమాన్యం ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. గత అర్ధశతాబ్దం నుంచి వస్తున్న పరిణామాలను ఒకసారి పరిశీలించినప్పుడు పోషకాల యాజమాన్యంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. రసాయన ఎరువుల వినియోగం విస్తృతంగా పెరిగినప్పటికీ, సహజసిద్ధమైన సేంద్రియ ఎరువుల వాడకం తగ్గుతూ వస్తుందన్నారు. దీని పర్యవసానంగా నేల స్వాభావిక గుణం క్షీణించి, పంటల్లో తక్కువ మోతాదులో అవసరమయ్యే ద్వితీయ మరియు సూక్ష్మ పోషక లోపాలు పెరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం ప్రత్తి సాగులో ధాతు పోషకాల లోపాలు గణనీయంగా మెగ్నీషియం, జింకు, బోరాన్ వంటి వాటి గురించి రైతులకు ఎం.ఏ.ఓ క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో చిమిడితిపాడు మరియు పోట్లూరు గ్రామ ఉద్యాన సహాయకులు వెంకట్రావు, ఝాన్సీ, గ్రామ నాయకులు మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

### అందరికి ఆదర్శం కావాలి

### రాష్ట్ర వైస్సార్సీపీ అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్







**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 21**

ఉన్నత విధ్యలు చదివి చదువుకు తగ్గ ఉద్యాగాలు రాక నిరాశ పడక, తమకున్న మేధా శక్తితో, స్వయం శక్తితో ఎదగాలని అందరికి ఆదర్శం కావాలని రాష్ట్ర వైస్సార్సీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం పట్టణంలోని రవీంద్ర ఉదయ్ హాస్పిటల్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన అశోక్ హోమ్స్ కన్స్ట్రక్షన్ కార్యాలయాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మన్నెం అశోక్, షేక్ ఇమామ్, అమీర్ బాషా ను ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉన్నతమైన ఆశయాలతో చదువులు పూర్తి చేసుకున్న యువకులు, నిరుద్యోగ ఊబీలో కూరుకుని పోకుండా ఇతరులకు మార్గదర్శకంగా నిలవడం అభినందనీయమని అన్నారు. వెనుకబడిన యర్రగొండపాలెం కేంద్రంలొ స్వంత ఇంటికల నెరవేర్చుకునే వారికీ మంచి అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలొ వైస్సార్సీపీ జిల్లాసహాయ కార్యదర్శి ఒంగోలు మూర్తిరెడ్డి, మండల కార్యదర్శి ఏకుల ముసలారెడ్డి,జడ్పీటీసీ చేదురి విజయభాస్కర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొప్పర్తి ఓబుల్ రెడ్డి,మహిళ నాయకురాలు,ఆర్, అరుణబాయి, పల్లే సరళ కుమారి నాయకులు భూమిరెడ్డి సుబ్బారెడ్డి, యస్వి రమేష్,సయ్యద్ జాబివుల్లా, షేక్ మహమ్మద్ ఖాసీం,యక్కలి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## 45 మంది ఆటో డ్రైవర్లకు జరిమానా - ట్రాఫిక్ సిఐ జగదీష్



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 21**

విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాలు తనిఖీల నిర్వహిస్తుండగా యూనిఫామ్ ధరించకుండా ఆటోలను నడుపుతున్న 45 మంది డ్రైవర్లను గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించి, జరిమానా విధించినట్లు ఒంగోలు ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ జగదీష్ తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాల్లో వాహనాలు తనిఖీ నిర్వహించారు. మోటార్ వెహికల్ నిబంధనలు ఆటో డ్రైవర్లు తప్పకుండా పాటించి ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చవలసిన బాధ్యత ఆటో డ్రైవర్లదే అని స్పష్టం చేశారు. మోటార్ వెహికల్ నిబంధనలు పాటించకుండా డ్రైవింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకువడం జరుగుతుందని ఆటో డ్రైవర్లను సిఐ హెచ్చరించారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనం పై చర్యలు



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 21**

గిద్దలూరు పట్టణంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనాన్ని అరికట్టే లక్ష్యంతో పోలీసులు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ ను బుధవారం నిర్వహించారు. ఇన్‌చార్జి ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అర్బన్ సీఐ సురేష్ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. గిద్దలూరు నుంచి కొత్తపల్లి వెళ్లే మార్గంలో ఉన్న వెంచర్ల పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు బహిరంగంగా మద్యం సేవిస్తూ, ఖాళీ మద్యం సీసాలు, మద్యం ప్యాకెట్ల కవర్లు, ప్లాస్టిక్ చెత్తను అక్కడికక్కడే పడవేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. అర్బన్ సీఐ సురేష్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల సహకారంతో ఆ ప్రాంతంలో పారిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడ పేరుకుపోయిన ఖాళీ మద్యం సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, చెత్తను పూర్తిగా తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను అక్కడికక్కడే కాల్చివేసి పరిసర ప్రాంతాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని స్పష్టంగా హెచ్చరించారు. కొందరు ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ మద్యం సేవించి చెత్తను పడవేయడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని తెలిపారు. ఇలాంటి చర్యలు అసాంఘిక కార్యకలాపాలకు దారితీసే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. మద్యం మత్తులో గొడవలు, హింసాత్మక ఘటనలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, దీని వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవ్వడం, రోడ్డు ప్రమాదాలు సంభవించడం వంటి దుష్పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు ఇలాంటి పరిస్థితుల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. భవిష్యత్తులో కూడా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సురేష్ హెచ్చరించారు. ప్రజలు తమ సామాజిక బాధ్యతను గుర్తించి, పరిశుభ్రతను కాపాడాలని, అలాగే బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడపడితే అక్కడ మద్యం సేవించరాదని హెచ్చరించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఎస్సై ఇమాన్యుయల్, ఏఎసచవతీతీచ జిలాని, పోలీస్ సిబ్బంది, మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త గబ్బిలం పరిచయం



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జనవరి 21**

ప్రముఖ కవి, సాహితీవేత్త ఆచార్య ఎండ్లూరి సుధాకర్ కు పలువురు న్యాయవాదులు, సాహితీవేత్తలు ఘన నివాళి అర్పించారు. జానుడి - సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ కార్యదర్శి డాక్టర్ నూకతోటి రవికుమార్ నేతృత్వంలో ఒంగోలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యాయవాది అట్లూరి రాఘవులు పాల్గొని ప్రసంగించారు. ఆచార్యుడిగా, సామాజికవేత్తగా ఎండ్లూరి సుధాకర్ విశేషమైన పాత్ర నిర్వహించారని అన్నారు. సాహితీవేత్త, న్యాయవాది డాక్టర్ నూకతోటి రవికుమార్ ఈ సందర్భంగా ఎండ్లూరి సుధాకర్ గారి' కొత్త గబ్బిలం' కావ్యాన్ని పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త ఎన్. నాగేశ్వరరావు జానుడి సాహితీ సంస్థ అధ్యక్షుడు ఎద్దు విజయకుమార్, సాహిత్య అభిమానులు పాలపర్తి మనోజ్ కుమార్, రత్నం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### హెల్మెట్ ధారణ ప్రాణాలకు రక్షణ -అధిక స్పీడు ప్రాణాలకు ప్రమాదం.

### ప్రయాణికులకు సూచనలు సలహాలు ఇచ్చిన మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు.



**కొమరోలు పెన్ పవర్ జనవరి 21**

వాహనాలు నడిపేవారు రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మార్కాపురం మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు వాహనాలు నడిపే వారికి సూచనలు సలహాలు ఇచ్చారు .37 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం కొమరోలు జాతీయ రహదారి భద్రత మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఆ సందర్భంగా మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు శిక్షణతో భద్రత సాంకేతిక ద్వారా పరివర్తన అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధారణ ప్రాణాలు రక్షణ అని పేర్కొన్నారు. ఓవర్ స్పీడ్ వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలలో యువత ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన తెలిపారు .ప్రమాదాలలో చాలామంది ప్రాణాలు కోల్పోవడం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకుని ఆశలు నిరాశలుగా మిగులుతాయని తెలిపారు. అందువల్ల ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ,ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయకూడదని, కార్లు నడిపేవారు ,ముందు సీట్లో కూర్చున్న వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని ,మద్యం సేవించి వాహనాలు నడపరాదని పేర్కొంటూ పలు సూచనలు సలహాలు సలహాలు ఇచ్చారు.

## మహిళాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి సాధ్యం

### పొదిలి వెలుగు ఏపీఎం గోపాలకృష్ణ స్పష్టం

**పొదిలి, పెన్ పవర్, జనవరి 21**

మహిళాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని పొదిలి వెలుగు ఏపీఎం గోపాలకృష్ణ చెప్పారు. బుధవారం నాడు స్థానిక వెలుగు కార్యాలయంలో సి ఆర్ పి , ఈ-నారి మహిళలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపిఎం గోపాలకృష్ణ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళ సంఘం సభ్యులకు ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన మహిళలు సద్వినియోగపరుచుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. అలాగే మహిళలకు పొదుపు సంఘం పాటించాల్సిన విధివిధానాల గురించి ఏపీఎం గోపాలకృష్ణ అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో సి సి లు రాజయ్య, దాసు, మండల సమాఖ్య అధ్యక్షురాలు షేక్ మెహరున్నీసా బేగం, కార్యదర్శి అరుణ , కోశాధికారి సులోచన, అకౌంటెంట్ శ్రీదేవి తోపాటు వి ఓ ఏ, ఈ నారి మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి - సబ్ కలెక్టర్ హిమ వంశీ





**కందుకూరు పెన్ పవర్, జనవరి 21:**
అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు ఓటు హక్కు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కందుకూరు సబ్ కలెక్టర్ డి. హిమవంశీ సూచించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకోవడం వల్ల నచ్చిన నాయకుడిని ఎన్నుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఓటు హక్కు వినియోగించుకోకపోతే ప్రజాస్వామ్యానికి చేటు చేసినట్లు అవుతుందని తెలిపారు. అర్హులందరూ ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవడమే గాక స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోనేలా విద్యార్థులు ఇరుగు పొరుగు వారికి తెలియజేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెచచవతీతీచం ఎం. నరసింహమూర్తి, మండల విద్యాశాఖ అధికారులు ఎం.ఎస్ కే శర్మ, కె. సుబ్బారెడ్డి, ఇతర రెవిన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**లిమధ్యాహ్న భోజనం తనిఖీలి...**
స్థానిక బాలుర హైస్కూల్‌లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని సబ్ కలెక్టర్ హిమవంశీ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు వడ్డించే మధ్యాహ్నం భోజనాన్ని సబ్ కలెక్టర్ స్వయంగా రుచి చూసి, కుకింగ్ నిర్వాహకులను అభినందించారు. తొలుత మధ్యాహ్న భోజనం స్టాక్ గదిని పరిశీలించి బియ్యం నిల్వలు, కోడిగుడ్లు, చిక్కీలు పరిశీలించారు. గుడ్లను తూకం చూశారు. వంటగదిని పరిశీలించారు. వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి, ఎంఈవోలు ఎం ఎం ఎస్ కె శర్మ, కె. సుబ్బారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## రోడ్లపై దేవస్థాన గోవులు .. వాహనదారులకు అగచాట్లు



**వలేటివారిపాలెం పెన్ పవర్ జనవరి 21**
మాలకొండ దేవస్థానానికి సంబంధించిన గోవులు రోడ్ల వెంట ఇష్టారాజ్యంగా తిరుగుతున్నాయి. దీంతో వాహనదారులకు అగచాట్లు వచ్చాయి. నేషనల్ హైవే కావడంతో వాహనాలు వేగం పెరిగింది ? దీంతో వాహనదారులకు అగచాట్లు పడుతున్నారు. ఏమాత్రం ఆదమరిచినా ప్రమాదం తప్పదంటున్నారు. వీటి ఆలనా పాలనా చూసేది ఎవరనేది అర్థం కావడం లేదు. రోడ్డుపై చిన్న చిన్న దూడల సైతం రోడ్లమీద తిరుగుతూ వాహణదారులు ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పెద్ద ఆవులు దూడలను వెంటబెట్టుకొని రోడ్డు మీద తిరుగుతూ దర్శనమిస్తున్నాయి. మొక్కులు ఉన్న చుట్టుపక్కల గ్రామాల వారు ఆవులను ఎద్దులను తీసుకుని వచ్చి దేవస్థానం వారికి అప్పజెబుతున్నారు. అయితే దేవస్థానం లో ఉండే స్వామి వారి ఆవులకు ప్రత్యేకంగా షెడ్డు కూడా ఏర్పాటు చేశారు. వీటి ఆలనా పాలనా చూసేందుకు కూడా ముగ్గురు కావలా దారులు కూడా ఉన్నారని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఆవులు మాత్రం ఎక్కడబడితే అక్కడ రాత్రి పగలు తేడా లేకుండా రోడ్ల వెంబడి సంచరిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో మూగజీవాలను దొంగ తనాలు కూడా జరుగుతున్నాయి. ఈవిధంగా రోడ్డు మీద తిరుగుతుంటే దొంగలు కబేళాలకు తరలించుకు పోయేందుకు చాలా సులభంగా ఉంటుంది. వాహనదారులు కూడా ప్రమాదాలకు గురవుతున్నారు. ఆలయ అధికారులు స్పందించి ఆవులు రోడ్డు మీద తిరగకుండా చర్యలు తీసుకోవాలని. వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయం పై ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ చంద్రశేఖర్‌ను "పెన్ పవర్" చరవాణిలో సంప్రదించగా ఆయన ఫోన్ ఎత్తలేదు.

## మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దు

**సబ్ ఇన్స్పెక్టర్ కె.అనూక్**



**పామూరు, పెన్ పవర్, జనవరి 21**
డ్రగ్స్ వాడకం ప్రాణాలకు హానికరమని, యువత వాటికి దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని పామూరు సబ్ ఇన్స్పెక్టర్ కె. అనూక్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడిన కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతు న్నాయని ఆయన తెలిపారు. రోజంతా కష్టం చేసి సంపాదించిన డబ్బులను మత్తు పదార్థాల కొనుగోలుకు వెచ్చిస్తున్నారన్నారు. ఇతర అవసరాల కోసం డబ్బులు లేక నానా అవస్థలు పడుతున్నారని, సరైన ఆహారం తీసుకోకపో వడంతో అనారోగ్యం బారినపడుతున్నారని తెలిపారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల మానసిక సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రులకు లక్షల రూపాయలు ఖర్చుచేస్తున్నారన్నారు. యువత మత్తు పదార్థాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటి జోలికి వెళ్లకుండా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు.

**మదకద్రవ్యాలు డ్రగ్స్ అమ్మితే కఠిన చర్యలు**
ఎవరైనా గుట్టు చప్పుడు కాకుండా డ్రగ్స్, మదకద్రవ్యాలు ఇతర ప్రాణాంతకమైన మత్తు పదార్థాలు విక్రయించినా, కొనుగోలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎసచవతీతీచ.కె. అనూక్ హెచ్చరించారు. మత్తు పదార్థాల సమాచారం ఉంటే ప్రజలు పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయండి

**విద్యార్థుల ఉన్నత చదువుతూనే వారి కుటుంబాలకు వెలుగు వస్తుంది.**

**కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం.**




**కొమరోలు పెన్ పవర్ జనవరి 21**
విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని కొమరోలు మండల విద్యాశాఖ అధికారి 2 బొర్ర వెంకటరత్నం కోరారు. పాఠశాలల తనిఖీల లో భాగంగా బుధవారం కొమరోలు మండలం తిమ్మారెడ్డి పల్లె లో గల మండల ప్రాథమిక పాఠశాలను వెంకటరత్నం సందర్శించి తనిఖీ చేశారు. ఆ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, మధ్యాహ్న భోజనం తదితర వాటికి సంబంధించిన రికార్డులను ,విద్యార్థుల నోటు పుస్తకాలను తనిఖీ చేశారు .విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి పలు ప్రశ్నలు వేసి సమాధానం స్వీకరించారు .కొందరు విద్యార్థులతో చదివించి తప్పులను సవరించారు. ఆ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థుల ఉన్నత విద్యతోనే వారి కుటుం బాలకు వెలుగు వస్తుందని ,చిన్నారులపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు నెరవేరగలవని అంటూ ,విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం ను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టరీత్యా నేరం. ఎస్.ఐ.కె అనుక్.



**పామూరు, పెన్ పవర్, జనవరి 21**
శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా పరిశుభ్రత, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవన ప్రాంతాల తొలగింపు మరియు శు భ్రత కార్యక్రమాన్ని గురువారం ఎసచవతీతీచ. కె. అనూక్ పోలీస్ సిబ్బంది, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి బహిరంగంగా మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తొలగించి పరిసరాలను శు భ్రపరిచారు. ఎసచవతీతీచ. కె. అనూక్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టవిరుద్ధమని, ఇది ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతో పాటు సామాజిక శాంతికి భంగం కలిగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రదేశాలను శుభ్రంగా, సురక్షితంగా ఉంచడమే లక్ష్యంగా ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని, సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎసచవతీతీచ. కె. అనూకచవతీతీచన్నారు.

# త్రిపురాంతకం రోడ్డుకు మహర్దశ

**9 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డుకు శంకుస్థాపన -అభివృద్దే మా లక్ష్యం.. గూడూరి ఎరిక్షన్ బాబు**




**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 21**
నియోజకవర్గ కేంద్రం నుండి త్రిపురాంతకం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డులో ప్రయాణం చేయాలంటేనే ప్రజలు నానా అవస్థలు పడేవారు.కూటమి ప్రభుత్వంలో ఎట్టకేలకు ఆ రోడ్డుకు మోక్షం కలిగింది.రూ.9 కోట్ల వ్యయంతో మంజూరైన నూతన తారు రోడ్డు నిర్మాణానికి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు బుధవారం శంకుస్థాపన చేసి స్వయంగా జెసిబి నడిపి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.నియోజకవర్గ పరిధిలోని దశాబ్దాల నుండి అభివృద్ధికి నోచుకోక రాకపోకలు చేసేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆర్ అండ్ బి రోడ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో కోట్ల రూపాయలతో ఇప్పటికే పలు రోడ్లు పూర్తి చేశామని తెలిపారు.ఇంకా ముందు కూడా అనేక రోడ్లు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.అలాగే గిరిజన గూడెంలకు వెళ్లే రహదారులకు కూడా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.అభివృద్ధి,ప్రజాసంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన అందిస్తున్నారని అన్నారు.అనంతరం ఎస్సి స్మశానవాటిక రోడ్డుకు ఇరువైపులా చెట్లు తొలగించే అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బండారు శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శి పి రామ సుబ్బయ్య,నాయకులు చేకూరి సుబ్బారావు,టిడిపి మండల కన్వీనర్లు చిట్యాల వెంగళరెడ్డి,పోట్ల గోవిందు,టిడిపి నాయకులు వేగినాటి శ్రీనివాస్, మంత్రు నాయక్,సత్యనారాయణ గౌడ్,తోట మహేష్ నాయుడు, సుబ్రహ్మణ్యం, కందుల నారాయణ రెడ్డి,కేసనపల్లి మల్లికార్జున, వెంకట కోటయ్య,శనగ నారాయణరెడ్డి,బివి సుబ్బారెడ్డి,పయ్యావుల ప్రసాద్,మస్తాన్ వలి,చిదేళ్ళ నాగేశ్వరరావు,గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న దోర్నాల చిన్న గుడిపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**పెద్ద దోర్నాల పెన్ పవర్ జనవరి 21**
మండలం లోని చిన్న దోర్నాల మరియు చిన్నగుడిపాడు గ్రామ లలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకలైన ఈ పంట నమోదు, రబీ కాలం లో సాగు చేసిన ప్రతి పంట ను గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేసుకోవాలని, అలాగే ఇప్పుడు ఈ పంట లో ప్రభుత్వం కొంత మార్పులు చేసింది. ముందుగా రైతు కు గ్రామ వ్యవసాయ సహాయకులు షెడ్యూల్ ఇస్తారు. అప్పుడు రైతుకి ఎసచవతీతీచంఎస్ వస్తుంది, తరువాత మీ పొలం లోని కి వచ్చి షెడ్యూల్ ప్రకారం ఈ పంట నమోదు చేస్తారు అప్పుడు ఒక ఎసచవతీతీచంఎస్ వస్తుంది. అఖరు గా రైతు ఆన్లైన్ లింక్ ద్వారా లేక ఆర్ ఎస్ కె వద్ద గాని ధ్రువీకరించాలి. ఈ విధానం 3 సార్లు రైతుకి ఎసచవతీతీచంఎస్ వస్తుంది. అలాగే ఏపీ ఎఫ్ ఆర్ భూమి ఉన్న ప్రతి రైతు కూడా తప్పనిసరిగా రైతు విశిష్ట నమోదు సంఖ్య ను వాూూ వద్ద నమోదు సీజెసుకోవాలని తెలిపారు. అలాగే రైతు అప్ కూడా ప్రతి రైతు డౌన్లోడ్ చేసుకున్నట్లయితే ఈ అప్ నందు ఎప్పటికప్పుడు వ్యవసాయ సమాచారం, మార్కెట్ ధరలు, ముందస్తు చీడ పీడల సమాచారం, పంట నష్టం వివరాలు, వార్తలు మరియు ప్రకటనలు ఎప్పటికప్పుడు రైతులు ఈ అప్ ద్వారా తెలుసుకో వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో వి ఏ ఏ డి. పార్వతి, ఏపీ ఎఫ్ ఆర్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

**కందుకూరు పెన్ పవర్ జనవరి 21**
37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా కందుకూరు లోని ఎన్టీఆర్ సర్కిల్ నందు ఆటో డ్రైవర్లు మోటార్ సైకిల్ వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె అనిల్ కుమార్ మాట్లాడుతూ రహదారి భద్రత పట్ల ప్రతి ఒక్క వాహనదారుడు అవగాహన కలిగి ఉండి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని తెలియజేస్తూ అదేవిధంగా తల్లిదండ్రులకు మా రవాణా శాఖ తరఫున ముఖ్య విజ్ఞప్తి ఏమనగా మైనర్ బాలికలకు వాహనం ఇవ్వకుండా ఉండాలని అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతే వాహనం ఇవ్వాలని కోరుచున్నామని, మైనర్లకు డ్రైవింగ్ ఇచ్చిన వాహన యజమానులు, తల్లిదండ్రులు కేసులలో భాగస్వామ్యం అవుతారని తెలిపారు. ఒకవేళ మైనర్ తెలియక ప్రమాదాలకు కారణమైతే ఇన్సూరెన్స్ రాకుండా పోతుందనే విషయాన్ని తెలియజేశారు. కుటుంబ సభ్యులు 18 సంవత్సరాల పైబడిన పిల్లలకు డ్రైవింగ్ లైసెన్సును పొందిన తరువాతనే వాహనం నడుపవలెనని తెలిపారు. రెండు రోజుల క్రితం జరిగిన ఒక దురదృష్ట కారణమైన సంఘటన కందుకూరు టౌన్ కానిస్టేబుల్ డ్యూటీ లో ఉంది వాహనము మీద పోవుచుండగా మితిమీరిన వేగంతో ఇంకో వాహనం గుద్దటం వలన తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించడం జరిగినది. ఇది చాలా బాధాకరమైన సంఘటనని ఇకపై ప్రతి ఒక్కరు కూడా దయచేసి మితిమీరిన వేగంతో వాహనం నడుపు రాదని, హెల్మెట్ ధరించి వాహనం నడుపవలెనని తెలియచేశారు.



## ఎడ్ల బల ప్రదర్శనలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 21**
చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సంప్రదాయ జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు శాసనసభ్యులు శ ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు , అనంతరం మంగళగిరి బైపాస్ రోడ్డులోని బోగి ఎస్టేట్స్?లో నిర్వహిస్తున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని బహుమతులు అందచేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు, మాజీ క్రికెటర్ వెంకటపతి రాజు, షాప్ చైర్మన్ రవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.






## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన డిఆర్ఓ

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ జనవరి 21**
ఈ నెల 26వ తేదీన జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు బుధవారం సాయంత్రం ఒంగోలు పోలీసు పరేడ్ గ్రౌండ్ ను సందర్శించి గణతంత్ర దినోత్సవ ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి, ఒంగోలు తహసిల్దార్ పిన్నిక మధుసూదన్ రావు, పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో రెండో స్థానానికి పడిపోయిన కోహ్లీ... నెంబర్ వన్ ఎవరంటే...!

- ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకులు విడుదల
- అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్న న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్
- భారత్‌తో సిరీస్‌లో మిచెల్ అద్భుత ప్రదర్శన
- మూడు వన్డేల సిరీస్‌లో 352 పరుగులతో సత్తా చాటిన కివీస్ ఆల్ రౌండర్
- మిచెల్ ఖాతాలో 845 పాయింట్లు, కోహ్లీ ఖాతాలో 795 పాయింట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో తన అగ్రస్థానాన్ని కోల్పోయాడు. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ డారిల్ మిచెల్ అద్భుత ప్రదర్శనతో అతడిని వెనక్కి నెట్టి నెంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఈ మార్పు చోటుచేసుకుంది.

ఇటీవల భారత్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో డారిల్ మిచెల్ అసాధారణ ఫామ్‌తో చెలరేగాడు. ఈ సిరీస్‌లో ఏకంగా 352 పరుగులు సాధించాడు. ఇందులో రెండు శతకాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా నిర్ణయాత్మక మూడో వన్డేలో మిచెల్ 137 పరుగులతో రాణించి జట్టుకు చారిత్రక సిరీస్ విజయాన్ని అందించాడు. ఇదే మ్యాచ్‌లో కోహ్లీ కూడా శతకం (124) బాదినప్పటికీ, మిచెల్ ఇన్నింగ్స్ ముందు అది సరిపోలేదు. సిరీస్ ఆసాంతం చూపిన ఈ నిలకడైన ప్రదర్శన అతడి ర్యాంకింగ్‌ను అమాంతం పెంచింది.

తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, డారిల్ మిచెల్ 845 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, విరాట్ కోహ్లీ 795 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయాడు. వీరి తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. గతేడాది నవంబర్‌లో కేవలం మూడు రోజులు మాత్రమే నెంబర్ 1 స్థానంలో ఉన్న మిచెల్, ఇప్పుడు మరోసారి ఆ ర్యాంకును దక్కించుకోవడం విశేషం.

# ఐపీఎల్ 2026 షెడ్యూల్‌పై ఎన్నికల ప్రభావం.. వేదికలపై ఫ్రాంచైజీల మల్లగుల్లాలు

- రాష్ట్రాల ఎన్నికల కారణంగా ఐపీఎల్ 2026 షెడ్యూల్ విడుదలలో జాప్యం
- ఎన్నికల తేదీలు ఖరారయ్యాకే షెడ్యూల్ ప్రకటిస్తామన్న బీసీసీఐ
- ఆర్‌సీబీ, రాజస్థాన్ రాయల్స్ హోం గ్రౌండ్స్‌పై వీడని సందిగ్ధత
- వారం రోజుల్లో వేదికలు ఖరారు చేయాలని ఫ్రాంచైజీలకు ఆదేశం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ షెడ్యూల్ విడుదలలో జాప్యం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించే వరకు వేచి చూడాలని బీసీసీఐ నిర్ణయించింది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఫ్రాంచైజీలు తమ హోం గ్రౌండ్స్ విషయంలో ఇంకా స్పష్టత ఇవ్వకపోవడం కూడా ఈ ఆలస్యానికి మరో కారణంగా తెలుస్తోంది.అసోం, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల తేదీలు ఖరారైన తర్వాతే వాటికి ఇబ్బంది కలగకుండా ఐపీఎల్ షెడ్యూల్‌ను రూపొందించాలని బీసీసీఐ భావిస్తోంది. "ఎన్నికల తేదీల ప్రకటన కోసం ఎదురుచూస్తున్నాం. అవి ఖరారయ్యాక, మ్యాచ్‌లకు, పోలింగ్‌కు అడ్డంకులు లేకుండా షెడ్యూల్ తయారు చేస్తాం" అని బీసీసీఐ వర్గాలు ఐఏఎన్ఎస్‌కు తెలిపాయి.

**ఆర్‌సీబీ, ఆర్ఆర్ ఫ్రాంచైజీల హోం గ్రౌండ్స్‌పై గందరగోళం**

మరోవైపు ఆర్‌సీబీ, ఆర్ఆర్ ఫ్రాంచైజీల హోం గ్రౌండ్స్‌పై నెలకొన్న గందరగోళం కూడా షెడ్యూల్‌పై ప్రభావం చూపుతోంది. గతేడాది ఐపీఎల్ 2025 విజయోత్సవాల సమయంలో చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించడంతో అక్కడ మ్యాచ్‌ల నిర్వహణను నిలిపివేశారు. ఇటీవల కొన్ని షరతులతో కూడిన అనుమతులు లభించినప్పటికీ, ఆర్‌సీబీ తమ హోం మ్యాచ్‌లన్నీ బెంగళూరులోనే ఆడుతుందా? లేక కొన్ని మ్యాచ్‌లను రాయ్‌పూర్‌కు తరలిస్తుందా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

ఇక, రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ (ఆర్‌సీఏ)లో నెలకొన్న పరిపాలనా సమస్యల కారణంగా జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం లభ్యతపై సందేహాలున్నాయి. ఈ క్రమంలో పుణే వంటి బ్యాకప్ వేదికను సిద్ధం చేసుకోవాలని బీసీసీఐ ఇప్పటికే రాజస్థాన్ ఫ్రాంచైజీకి సూచించింది. ఈ రెండు ఫ్రాంచైజీలు తమ హోం వేదికలను వారం రోజుల్లో ఖరారు చేయాలని బీసీసీఐ ఆదేశించినట్లు సమాచారం. ఈ రెండు అంశాలు తేలిన తర్వాతే ఐపీఎల్-2026 పూర్తి షెడ్యూల్‌పై స్పష్టత రానుంది.

# అన్ని వరల్డ్ కప్‌లు ఆడాను.. ఇంట్లో కూర్చొని టోర్నీ చూడడం కొత్తగా అనిపిస్తుంది: రోహిత్ శర్మ

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా దిగ్గజ క్రికెటర్ రోహిత్ శర్మకు ఎవరికీ లేని ఒక ప్రత్యేక రికార్డ్ ఉంది. అదేంటో కాదు ఇప్పటివరకు జరిగిన అన్ని టీ20 వరల్డ్ కప్ టోర్నీలు హిట్ మ్యాన్ ఆడేశాడు. 2007లో తొలిసారి మొదలైన టీ20 వరల్డ్ కప్ లో రోహిత్ ప్లేయర్ గా ఉన్నాడు. తొలిసారి జరిగిన ఈ పొట్టి ప్రపంచ కప్ ను ఇండియా సొంతం చేసుకుంది. అప్పటి నుంచి వరుసగా రోహిత్ టీ20 వరల్డ్ కప్ మిస్ కాకుండా ఆడాడు. ఓవరాల్ గా జరిగిన 9 టీ20 వరల్డ్ కప్ హిట్ మ్యాన్ ఆడి ఈ ఫార్మాట్ లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. 2024 టీ20 వరల్డ్ కప్ టైటిల్ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు.




2026 టీ20 వరల్డ్ కప్ ఇండియాలోనే జరగనుంది. తొలిసారి రోహిత్ శర్మ లేకుండా ఇండియా టీ20 వరల్డ్ కప్ ఆడుతుంది. ఈ భావన తనకు చాలా కొత్తగా ఉందని హిట్ మ్యాన్ తెలిపాడు.. రోహిత్ శర్మ మాట్లాడుతూ.. " ఈ సారి జరగబోయే టీ20 వరల్డ్ కప్ ను మేము ఇంట్లో కూర్చొని చూడడం చాలా కొత్తగా అనిపిస్తుంది. ఈ టోర్నీ ప్రారంభమైన తర్వాత ప్రతి వరల్డ్ కప్ నేను ఆడాను. తొలిసారి జట్టులో లేకపోవడం చాలా భిన్నంగా అనిపిస్తుంది. జట్టు టీ20 మ్యాచ్ లు ఆడుతున్నప్పుడు నేను జట్టులో మిస్ అవుతున్నాననే ఫీలింగ్ ఉండదు. కానీ వరల్డ్ కప్ లాంటి టోర్నీలో లేకపోతే మిస్ అవుతున్నా అనే ఫీలింగ్ కలుగుతుంది. ఇది నాకు కొత్త అనుభూతి. వరల్డ్ కప్ కోసం అందరిలాగే నేను ఎదురు చూస్తున్నాను". అని జియో హాట్ స్టార్ తో రోహిత్ శర్మ తెలిపాడు. 2026 వరల్డ్ కప్ కు 18 రోజుల సమయం మాత్రమే ఉంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ నెలకొంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ ఇండియాలోనే జరుగుతుండడంతో డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందని ఫ్యాన్స్ ఎంతో ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. మరోసారి ఇండియా, పాకిస్థాన్ ఒకే గ్రూప్ లో ఉండడంతో ఫ్యాన్స్ కు ఫుల్ మీల్స్ పక్కా. అంచనాలకు తగ్గట్టుగా ఆడితే భారత జట్టు టైటిల్ నిలబెట్టుకోవచ్చు. భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి. భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.

# సాయిపల్లవి పై అమీర్ ఖాన్ ప్రత్యేక దృష్టి



నిధి అగర్వాల్ చిక్ ప్రీ-డ్రేప్డ్ లుక్





డ్యాన్సర్ గా, కొరియోగ్రాఫర్ గా కెరీర్ ప్రారంభించిన సాయిపల్లవి ఇప్పుడు భారతదేశపు ఐకాన్ స్టార్ గా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగిస్తోంది. అద్భుత నటిగా, పాన్ ఇండియన్ స్టార్ గా సాయిపల్లవి నిరూపిస్తోంది. టాలీవుడ్ కోలీవుడ్ మాలీవుడ్ సహా హిందీ చిత్రసీమలో ఇప్పుడు సాయిపల్లవి ప్రతిభ గురించిన చర్చ సాగుతోంది. బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ అంతటి వాడే సాయిపల్లవిపై ప్రశంసలు కురిపించారంటే అర్థం చేసుకోవాలి.అంత పెద్ద స్థాయికి ఎదిగిన ప్రతిభావంతురాలు సాయిపల్లవిని చూసి దక్షిణాది గర్వించాల్సిన సమయం వచ్చింది. మొదటి సినిమా -ప్రేమమ్-తోనే నిరూపించిన సాయిపల్లవి నేడు మోస్ట్ వాంటెడ్ స్టార్లలో ఒకరిగా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగిస్తుంది. భారతీయ సినీపరిశ్రమల్లోని అగ్ర హీరోల సరసన సాయిపల్లవి నటిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా చిత్రాల్లో నటించే అవకాశం అందుకుంటోంది. అక్కడ రణబీర్ కపూర్ లాంటి పెద్ద హీరో సరసన రామాయణం లాంటి క్రేజీ పాన్ ఇండియన్ సినిమాలో నటిస్తోంది. ఈ చిత్రానికి నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. మరోవైపు అమీర్ ఖాన్ నిర్మాతగా, అతడి కుమారుడు జునైద్ ఖాన్ హీరోగా రూపొందుతున్న -ఏక్ దిన్- అనే ప్రేమకథా చిత్రంలోను సాయిపల్లవి నటిస్తోంది.ఇది ఒక స్వచ్ఛమైన రొమాంటిక్ ఫిల్మ్. చాలా క్లాసిక్ రొమాన్స్ జానర్. ప్రేక్షకుడిగా నాకు భావోద్వేగాలతో కూడిన ప్రేమకథలంటే పిచ్చి. ఇది అచ్చం అలాంటి మ్యాజికల్ లవ్ స్టోరీ.. అని తెలిపారు. ఈ కథను మొదటిసారి విన్నప్పుడే తాను దానికి ఫిదా అయ్యానని, అందుకే తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్నానని తెలిపారు.ఈ సినిమాతో హిందీలో అరంగేట్రం చేస్తున్న సాయి పల్లవిని ఆమిర్ ఆకాశానికెత్తారు. మేం సాయి పల్లవిని ఎంపిక చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉన్నాము. తను అద్భుతమైన నటి.. ఈ సినిమాలో తన నటనతో ప్రాణం పోసింది! అని కొనియాడారు. తన కుమారుడు జునైద్ గురించి మాట్లాడుతూ.. జునైద్ కూడా చాలా బాగా నటించాడు. అతను నా కొడుకు కాబట్టి నేను ఎక్కువగా మాట్లాడకూడదు.. కానీ ఇద్దరూ కలిసి తెరపై మ్యాజిక్ చేశారు! అని చెప్పారు.-ఏక్ దిన్- చిత్రం 2016 నాటి పాపులర్ థాయ్ చిత్రం -వన్ డే-కి అధికారిక రీమేక్ అని సమాచారం. ఈ సినిమా 1 మే 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. టీజర్‌లో చూపించినట్లుగా జపాన్ వంటి మంచు ప్రాంతాల్లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. జునైద్ - సాయి పల్లవిల మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులకు ఒక ఫీల్ గుడ్ అనుభూతిని ఇస్తుందని టీజర్ స్పష్టం చేస్తోంది.



రాయల్ బ్లూ మ్యాక్సీ డ్రెస్‌లో అషు రెడ్డి తాజా ఫోటో

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com